# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శుక్రవారం 4 ఏప్రిల్ 2025

సంపుటి: 14, సంచిక: 362 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam




## బ్యాంకాక్ చేరుకున్న ప్రధాని మోడీ

థాయ్‌లాండ్‌లో ఆరవ బిమ్స్‌టెక్ శిఖరాగ్ర సమావేశానికి హాజరు

2



### బీసీ రిజర్వేషన్ల కోసం
## రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు రాహుల్ హామీ

2

## తెలంగాణ ప్రభుత్వంపై...
# సుప్రీం సీరియస్

**చట్టాలను చేతుల్లోకి తీసుకుంటారా అని ప్రశ్నించిన ధర్మాసనం**

- తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రతివాదిగా చేర్చిన కోర్టు
- హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన మధ్యంతర నివేదిక పరిశీలన
- గచ్చిబౌలి భూముల్లో చెట్ల నరికివేతపై సీరియస్
- గచ్చిబౌలి భూముల్లో లాంటి పనులు చేపట్ట వద్దన్న ధర్మాసనం
- సుమోటాగా కేసు స్వీకరించిన కోర్టు
- మూడు రోజుల్లో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం కుట్రపూరితమే



**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యత వహించాలని ఆదేశం**

న్యూఢిల్లీ ఏప్రిల్ 3(నిఘా న్యూస్): కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. సుమోటాగా కేసు స్వీకరించిన ధర్మాసనం ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దంటూ స్టే విధించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై ఉన్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై జస్టిస్ గవాయ్ ధర్మాసనం సీరియస్ అయ్యింది. మూడ్రోజుల వ్యవధిలో ..మిగతా 2లో

### హైకోర్టులోనూ కొనసాగుతున్న విచారణ

హైకోర్టు రిజిస్ట్రార్ నివేదిక కోరిన సుప్రీం

2



### పరిటాల హత్య కేసులో
## జగన్ పాత్ర

**పచ్చని గ్రామాల్లో ఫ్యాక్షన్ చిచ్చు పెట్టొద్దు**

**మాజీ మంత్రి పరిటాల సునీత**

అనంతపురం ఏప్రిల్ 3 (నిఘా న్యూస్): తన భర్త, మాజీ మంత్రి పరిటాల రవి హత్య కేసులో వైకాపా అధ్యక్షుడు జగన్ పాత్ర కూడా ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఈ కేసులో ఆయన్ను కూడా సీబీఐ విచారించిందని గుర్తుచేశారు. రాప్తాడులో తోపుదుర్తి సోదరులు ఫ్యాక్షనిజాన్ని రెచ్చగొడుతున్నారని విమర్శించారు. ఓబుల్‌రెడ్డి, మద్దెలచెరువు సూరి కుటుంబాలను ఫ్యాక్షనిజంలోకి లాగుతున్నారని మండిపడ్డారు. వారి మాటలు నమ్మి ఈ కుట్రలో భాగస్వాములు కావద్దని కోరారు. జగన్.ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో ఫ్యాక్షన్ చిచ్చు పెట్టొద్దు అన్నారు.



### పల్లె నిద్రతో సమస్యలు
## పరిష్కరించాలి

**మనం అప్రమత్తంగా లేకుంటే, బాబాయ్ గొడ్డలి, కోడికత్తి, గులకరాయి తరహాలో అన్నీ మనపైనే వేస్తారు**

**వైసీపీ కుట్రతోనే పాస్టర్ ప్రవీణ్ మృతిపై దుమారం**

**వైకాపా కుటిల రాజకీయాలపై అప్రమత్తంగా ఉండాలి**

**పాస్టర్ ప్రవీణ్ మరణంపై దమారమే ఇందుకు నిదర్శనం**

**మంత్రులతో సీఎం చంద్రబాబు**

అమరావతి ఏప్రిల్ 3(నిఘా న్యూస్): రాజకీయ లబ్ది కోసం బట్టకాల్చి మీద వేసే చర్యలకు వైకాపా దిగుతోందని, ఇలాంటి వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులను సిఎం చంద్రబాబు హెచ్చరించారు. అలాగే పల్లె నిద్రతో ప్రజల సమస్యలు ..మిగతా 2లో

## హెచ్‌సీయులో విద్యార్థుల సంబరాలు



హైదరాబాద్ ఏప్రిల్ 3 (నిఘా న్యూస్): కంచ గచ్చిబౌలి భూమ-ల్లో చెట్ల కొట్టివేతను తక్షణమే ఆపాలంటూ సుప్రీంకోర్టు ఆదేశించడంతో హెచ్సీయూలో సంబరాలు ..మిగతా 2లో

# రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

**సభలో ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు**

**సుదీర్ఘ చర్చ అనంతరం ఓటింగ్**

**బిల్లు రాజ్యాంగంపై దాడి అన్న సోనియా**

న్యూఢిల్లీ ఏప్రిల్ 3(నిఘా న్యూస్):: సుదీర్ఘ చర్చ తర్వాత లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గురువారం ఎగువసభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభించారు. ఈ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది. అనంతరం ఓటింగ్ ప్రక్రియ నిర్వహించగా. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి. రాజ్యసభలోనూ దీనిపై చర్చ కోసం 8 గంటలు కేటాయించారు. అవసరమైతే సమయాన్ని పెంచనున్నారు. అనంతరం ఓటింగ్ చేపడతారు. ఎగువ సభలోనూ అధికార ఎన్డీయేకు స్వల్ప ఆధిక్యం ఉండటంతో బిల్లు గట్టెక్కడం లాంఛనమే అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఉభయ సభల్లో ఆమోదం పొందిన అనంతరం రాష్ట్రపతి సంతకంతో ఇది చట్టంగా మారనుంది. లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పొందడంపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంపై నిస్సిగ్గుగా దాడి జరిగిందని అభిప్రాయపడ్డారు. గురువారం రాజ్యసభలోకి వెళ్లే ముందు సోనియాగాంధీ మీడియాతో మాట్లాడారు. సమాజంలో శాశ్వత విభజనను తీసుకొచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని.. అందులో భాగంగానే వక్ఫ్ బిల్లును ..మిగతా 2లో






### అడవుల జిల్లాల్లో
## ఎయిర్‌పోర్టు

**నెరవేరబోతున్న దశాబ్దాల కల**

**పౌరవిమానాశ్రయానికి వాయుసేన గ్రీన్‌సిగ్నల్**

**బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ నగేష్ కేంద్రానికి కృతజ్ఞతలు**

అదిలాబాద్ ఏప్రిల్ 3(నిఘా న్యూస్): ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న రోజు రానే వచ్చింది. దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న విమానాశ్రయ కల నెరవేరబోతోంది. అడవుల జిల్లా ఆదిలాబాద్‌లో త్వరలోనే విమానం ఎగరబోతోంది. ఆదిలాబాద్ పౌరవిమానాశ్రయానికి వాయుసేన గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో అటు ప్రజలు ఇటు పార్టీలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఆరు నెలల వ్యవధిలోనే రెండు ఎయిర్‌పోర్టులకు అనుమతులు సాధించడం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అవిశ్రాంత కృషికి దక్కిన ఫలితమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హర్షం వ్యక్తం చేయగా, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ నగేష్ కేంద్ర ప్రభుత్వానికి ..మిగతా 2లో

### దొడ్డి కొమురయ్య పోరాటం...
## ప్రపంచానికి మార్గదర్శకం

**వరంగల్ విమానాశ్రయానికి దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలి**

హైదరాబాద్ ఏప్రిల్ 3(నిఘా న్యూస్): విమానాశ్రయానికి రాణి రుద్రమ దేవి పేరు పెట్టాలని ఎమ్మెల్సీ కవిత ప్రతిపాదనని అది తప్పుబట్టారు. రాజు, రాణిల కాలం చెల్లిందని , తెలంగాణ అస్తిత్వానికి తొలి అమరుడు కోమరయ్య పేరు పెడితే ఆయన ఖ్యాతి ప్రపంచానికి తెలుస్తుందన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో, తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం నేతృత్వంలో దొడ్డి కోమరయ్య జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ తూముకుంటా అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో దొడ్డి కోమరయ్య 98వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ప్రొఫెసర్ కంచె ఐలయ్య ముఖ్య అతిధిగా ..మిగతా 2లో




### పాస్టర్ ప్రవీణ్ మరణంపై కుటుంబ సభ్యులకు విశ్వాసం కలిగినా....
## జగన్ అనుమానాలు తీరడం లేదు

**ఉండవల్లిలో మన ఇల్లు -మన లోకేష్ కార్యక్రమం**



గుంటూరు ఏప్రిల్ 3(నిఘా న్యూస్): యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలో భాగంగా మంగళగిరి నియోజకవర్గంలోని తాడేపల్లి మండలం ఉండవల్లిలో సీతామహాలక్ష్మికి మంత్రి నారా లోకేష్ ఇంటి పట్టా అందించారు. గురువారం మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో మన ఇల్లు మన లోకేష్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రాజమండ్రి గోవిందు, సీతామహాలక్ష్మీ దంపతులకు ఉండవల్లిలో తొలి శాశ్వత ఇంటి పట్టాను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం, హిందూపూర్ లాగా మంగళగిరిని టిడిపి కంచుకోటగా ..మిగతా 2లో

### పార్టీ మారిన
## ఎమ్మెల్యేల కేసు

**ముగిసిన ఇరుపక్షాల వాదనలు**

**తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం ధర్మాసనం**



న్యూఢిల్లీ ఏప్రిల్ 3 (నిఘా న్యూస్): తెలంగాణలో పార్టీ మారిన పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేల వ్యవహారంపై విచారణ పూర్తయ్యింది. సుప్రీం తీర్పును రిజర్వ్ చేసింది. ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై గురువారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఇదే అంశంపై బుధవారం సుదీర్ఘవిచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. స్పీకర్ తరఫున సీనియర్ కౌన్సిల్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. గురువారం స్పీకర్ కార్యదర్శి తరఫున సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ కార్యదర్శి తరఫున అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించే విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి తీర్పులు లేవని సింఘ్వి తెలిపారు. మణిపూర్ వ్యవహారం పూర్తిగా భిన్నమైనదని, ఆ ఒక్క విషయాన్ని ప్రత్యేకంగా పరిగణించారని అన్నారు. అలాగే రాణా కేసు పూర్తిగా ప్రత్యేకమైనదని, ప్రస్తుత ..మిగతా 2లో



## హైకోర్టులోనూ కొనసాగుతున్న విచారణ

### హైకోర్టు రిజిస్ట్రార్ నివేదిక కోరిన సుప్రీమ్

హైదరాబాద్ ఏప్రిల్ 3(నిఘా న్యూస్): కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగింది. 400 ఎకరాల్లో చెట్ల నరికివేత పనులు ఆపాలని దాఖల్కెన పిటిషన్లపై హైకోర్టు స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కేసు విచారణను ఈ నెల 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దని ఆదేశించిన కోర్టు అప్పటిలోగా కౌంటర్ దాఖలు చేయాలని సూచించింది. హైకోర్టులో దాఖల్కెన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలపై కౌంటర్ దాఖలు చేసేందుకు ఏజీ హైకోర్టును గడువు కోరారు. ఈ మేరకు కోర్టు కేసును వాయిదా వేసింది. ఇదిలా ఉండగా ఈ భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టులోనూ విచారణ జరిగిన విషయం తెలిసిందే. సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ఉన్న 400 ఎకరాల్లోని చెట్లను నరికి వేస్తున్నారని, అడ్డుకోవాలంటూ సుప్రీంకోర్టులోనూ పిటిషన్ దాఖల్కెంది. పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని పిటిషనర్ తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టును కోరారు. ప్రభుత్వం పనులు చేపడుతున్న స్థలాన్ని సందర్శించి నివేదిక ఇవ్వాలని హైకోర్టు రిజిస్ట్రార్‌ను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అప్పటి వరకు చెట్లను నరికివేయొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ విషయంపై ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. దీనిపై హైకోర్టులో విచారణ జరుగుతోందని సుప్రీంకోర్టుకు తెలుపగా, హైకోర్టులో జరిగే విచారణపై తాము ఎలాంటి స్టే ఇవ్వడం లేదని జస్టిస్ బీర్ గవాయ్ స్పష్టం చేశారు.

## దొడ్డి కొమురయ్య పోరాటం... ప్రపంచానికి మార్గదర్శకం

మొదటి పేజీ తరువాయి...

పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి , ఘనంగా నివాళులర్పించారు. , శ్రీ సాయి కిరణ్, ఒగ్గు కుమారస్వామి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు టి బాలమని, నగర అధ్యక్షురాలు మిర్యాల విజయ, రాష్ట్ర నాయకులు కొలుపుల నరసింహ, శివ ప్రసాద్ కురుమ, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకాక్ చేరుకున్న ప్రధాని మోడీ

### థాయ్‌లాండ్‌లో ఆరవ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశానికి హాజరు

న్యూఢిల్లీ ఏప్రిల్ 3(నిఘా న్యూస్): ప్రధాని మోడీ బ్యాంకాక్ చేరుకున్నారు. అక్కడ ఘనస్వాగతం లభించింది. రెండు దేశాల పర్యటన కోసం గురువారం బయల్దేరి వెళ్లారు. గురువారం నుంచి థాయ్‌లాండ్, శ్రీలంకలో పర్యటించనున్నారు. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ ఎయిర్‌పోర్టులో దిగగానే మోడీకి ఘనస్వాగతం లభించింది. థాయ్‌లాండ్ అధికారులతో పాటు భారతీయులు భారీ స్వాగతం పలికారు. తొలుత రెండు రోజుల పాటు థాయ్‌లాండ్‌లో మోడీ పర్యటించనున్నారు. థాయ్‌లాండ్‌లో 6వ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశంలో మోడీ పాల్గొనన్నారు. పర్యటనలో భాగంగా థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్‌టార్న్ షినవత్రాతో కూడా భేటీ అయి ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. ఇక సాయంత్రం బిమ్‌స్టెక్ సదస్సులో మోడీ పాల్గొంటారు. ఈ సదస్సులో భారత్‌తో పాటు- థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, మయన్మార్, భూటాన్ దేశాల అధినేతలు పాల్గొననున్నారు. ఇక ఈ సదస్సులో సాంకేతిక, ఆర్థిక సహకారంపై చర్చించనున్నారు.

## అడవుల జిల్లాల్లో ఎయిర్‌పోర్టు

మొదటి పేజీ తరువాయి...

ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, పౌరవిమాన సేవలను అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఓకే చెప్పింది. విమానాశ్రయంతో పాటు వాయుసేన శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు లేఖలో తెలిపింది. ఈ శుభవార్తతో ఆదిలాబాద్ ప్రజానీకం మురిసిపోతోంది. పార్టీలకు అతీతంగా ఆదిలాబాద్ విమానశ్రయ ఏర్పాటు అంశంపై హర్షం వ్యక్తమవుతోంది. మామునూరు ఏర్పాటు తరహాలోనే ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ అనుమతుల ఘనత మాదంటే మాదంటున్నాయి అధికార, ప్రతిపక్షాలు. ఏది ఏమైనా దశాబ్దాల కల నెరవేరబోతుండటంతో ఇన్నాళ్లకైనా అడవుల జిల్లాకు మంచి రోజులు రాబోతున్నాయని ఆనందం వ్యక్తం చేస్తోంది జిల్లా ప్రజానికం. ఆదిలాబాద్ విమానశ్రయ కల ఇప్పటి కాదు.. స్వాతంత్ర్యానికి ముందే ఇక్కడ విమానాలు ఎగిరిన ఘన చరిత్ర జిల్లా సొంతం. నిజాం కాలంలో యుద్ధవిమానాలకు ఊపిరిపోసిన చరిత్ర ఆదిలాబాద్‌కు ఉంది. 1930లోనే యుద్ధభూమికి వెళ్లే యుద్ధ విమానాలకు ఇంధనం నింపడానికి ఏకంగా 369 ఎకరాల భూమిలో ఏరోడ్రోమ్‌ను స్థాపించారు అప్పటి నిజాం రాజులు. 1947లో స్వాతంత్ర్యానంతరం ఈ ఏరోడ్రమ్ భారత వైమానిక దళం నియంత్రణలోకి వెళ్లాయి. 1970 చివరి వరకు పైలట్లకు శిక్షణ ఇవ్వడానికి ఉపయోగించే హెలికాప్టర్లకు ఇంధనం నింపే కేంద్రంగా ఉపయోగించారు. 2014లో ఏరోడ్రోమ్‌ను పూర్తి స్థాయి వైమానిక దళ స్టేషన్‌గా మార్చాలని %%ఖూ%ఖీ% ప్రతిపాదించింది. అదిగో అప్పటినుండి ఇప్పటి దాకా ఆ ఏరోడ్రమ్ లో ఎప్పుడెప్పుడు విమానం ఎగురుతుందా.. మా జిల్లా తలరాత ఎప్పుడు మారుతుందా అని ఎదురు చూడటం తప్ప, కల సాకారమయ్యే ఆశ కనిపించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ వచ్చింది జిల్లా ప్రజానీకం. ఎట్టకేలకు వాయి సేన గ్రీన్ సిగ్నల్ తో ఆకాశమంతా ఆశలను మోసుకొచ్చినట్టైంది. 2017లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఏరోడ్రోమ్‌ను ఆనుకుని ఉన్న కచ్చంటి, ఖానాపూర్, తంతోలి, అనుకుంట గ్రామాల పరిధిలో 1,592 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు గుర్తించడంతో విమానశ్రయ ఆశలకు ఊపిరిపోసినట్టైంది. 2018లో ఇదే హామీని ఎన్నికల్లో తెర మీదకి తెచ్చిన బీజేపీ, ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకుంది. దీంతో 2019లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో విమానాశ్రయం ఏర్పాటుకు ఉన్న పరిస్థితులపై ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా డిప్యూటీ మేనేజర్ అమిత్ కుమార్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నీరజ్ గుప్తాలతో కూడిన బృందం సర్వే చేసి ఓ రిపోర్ట్ ను కేంద్రానికి పంపింది. తాజాగా 2023 లోను బీజేపీ ఎన్నికల హామీలోకి చేరిన విమానశ్రయ ఏర్పాటు తాజాగా ఎయిర్ క్రాఫ్ట్ కు కేంద్రం, వాయిసేన గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆదిలాబాద్ జిల్లా వాసుల కల నెరవేరే సమయం ఆసన్నమైంది. విమానాశ్రయం ఏర్పాటుకోసం ఇప్పటికే ఆదిలాబాద్ శివారులో 369 ఎకరాలు విమానాశ్రయ భూములు ఉన్నాయి. వీటితో పాటు ఎయిర్ స్ట్రిప్ నిర్మాణానికి ఆదిలాబాద్ శివారులోని ఖానాపూర్‌లో 481.16 ఎకరాల పట్టా భూములు, 50 ఎకరాల అసైన్డ్ భూములు, అనుకుంటలో 535.38 ఎకరాల పట్టా భూములు, 34.04 ఎకరాల అసైన్డ్ భూములు, తంతోలిలో 261.27 ఎకరాల పట్టా భూములు, 5.02 ఎకరాల అసైన్డ్ భూములు కేటాయించాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి. మొత్తంగా 1590 ఎకరాల్లో విమానశ్రయాన్ని నిర్మాణం చేయాలని అధికారులు 2019 లోనే కేంద్రానికి రిపోర్ట్ పంపించారు. విద్యుత్, నీరు, రోడ్లు, భవనాల కోసం 40 కోట్ల నిధులు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు. 2019కి ముందు నుండే ఈ ప్రాంతంలో బహుళ అంతస్తుల భవనాల నిర్మాణానికి అనుమతులు నిలిపేశారు. ఎయిర్‌ఫోర్స్ విభాగం అధికారులు కూడా ఇప్పటికే 12 సార్లు పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు.

# తెలంగాణ ప్రభుత్వంపై సుప్రీం సీరియస్

మొదటి పేజీ తరువాయి...

వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. దీన్ని చాలా సీరియస్ అంశంగా పరిగణించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని జస్టిస్ గవాయ్ ధర్మాసనం ప్రశ్నించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని మండిపడింది. విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన మధ్యంతర నివేదికను ఉన్నత న్యాయస్థానం పరిశీలించింది. అలాగే మీడియా, పత్రికల్లో వచ్చిన కథనాలను సైతం జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు అమికస్ క్యూరీ పరమేశ్వర్ ఉంచగా వాటినీ పరిశీలించింది. కాగా, ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సుప్రీంకోర్టు ప్రతివాదిగా చేర్చింది. ఇంత అత్యవసరంగా భూముల్లో చెట్లు- తొలగించి పనులు చేపట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించింది. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం గత నెల 15న నియమించిన కమిటీలోని అధికారులు సైతం సమాధానం చెప్పాలని హుకుం జారీ చేసింది. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపింది. ఒకవేళ ఇది అటవీ ప్రాంతం కాకపోయినా, చెట్లు కొట్టేసే ముందు సీఈసీ అనుమతి తీసుకున్నారా అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదికలోని ఫొటోలు చూసి అక్కడి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పింది. వందల కొద్దీ యంత్రాలు మోహరించాల్సిన అగత్యం ఏంటో అర్థం కావడం లేదని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం చేపట్టిన పనులపై స్టే విధించింది ఉన్నత న్యాయస్థానం. అయితే సుప్రీంకోర్టు తీర్పుపై హెచ్‌సీయూ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గాలంటూ డిమాండ్ చేస్తున్నారు. గో బ్యాక్ పోలీస్ అంటూ నినాదాలు చేస్తున్నారు. భారీ వర్షంలోనూ నిరసనలు తెలుపుతున్నారు. విద్యార్థుల నినాదాలతో యూనివర్శిటీ ప్రాంగణం దద్దరిల్లుతోంది.



## పల్లె నిద్రతో సమస్యలు పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి...

తెలుసుకోవాలన్నారు. ఇకపోతే పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని వైసీపీ చూస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు. కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో ప్రత్యేకంగా భేటీ అయిన సీఎం పలు రాజకీయ అంశాలను ప్రస్తావించారు. ప్రవీణ్ మరణానికి సంబంధించి సీసీ కెమెరాల్లో ఒక్కో అంశం బయటకు వస్తోందన్నారు. ప్రవీణ్ డెత్ మిస్టరీ ఛేదనలో సీసీ కెమెరాలది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. మనం అప్రమత్తంగా లేకుంటే, బాబాయ్ గొడ్డలి, కోడికత్తి, గులకరాయి తరహాలో అన్నీ మనపైనే వేస్తారని అన్నారు. చేసిన మంచి చెప్పుకోవడానికి ఇబ్బందులు పడుతుంటే లేని నిందలు మనపై వేసే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియాలో మంచి ఉద్దేశంతో పోస్టులు పెడుతుంటే వాటిని వక్రీకరించి చెడు సందేశాలను వ్యాప్తి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నింటిపై అప్రమత్తంగా ఉంటూ కుట్రలను తిప్పికొడదామని మంత్రులకు సీఎం సూచించారు. గత వైసీపీ ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలను ఆప్కాస్ ద్వారా దుర్వినియోగం చేసిందని విమర్శించారు. విచ్చలవిడి నియామకాలతో వ్యవస్థలను నాశనం చేశారన్నారు. ఒక టీటీడీలోనే 4వేల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులున్నారని తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు సరైన విధివిధానాలు అవసరమన్నారు. కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి ఔట్ సోర్సింగ్ నియామకాలను సక్రమ పద్ధతికి తీసుకొద్దామని తెలిపారు. స్వర్ణ గ్రామం పేరుతో ఉన్నతాధికారులు పల్లె నిద్ర చేయాలి అని సీఎం ఆదేశించారు. ఉన్నతాధికారులు 3 రోజులు, 2 రాత్రులు పల్లెనిద్ర చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి పల్లెనిద్ర, పల్లె వెలుగు, స్వర్ణ గ్రామం పేర్లు పరిశీలన చేయాలన్నారు. ఇరుగుపొరుగు రాష్ట్రాలతో పోలిస్తే ఏపీ ఇచ్చే సంక్షేమ పథకాలు నాలుగు రెట్లు అధికమని చెప్పుకొచ్చారు. ఇంత చేసి సరైన ప్రచారం చేసుకోలేక పోతున్నాం అని కేబినెట్ అనంతరం సీఎం అన్నట్లు- తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కర్మయోగి-ట్రైనింగ్ ప్రోగ్రామ్‌పై కేబినెట్‌లో చర్చించారు. విజన్ 2047పైన మంత్రులతో చర్చించారు. శాఖలకు స్వయం ప్రతిపత్తి కల్పించే దిశగా ఆప్కాస్‌ను ఎలా వినియోగించాలి, ఆప్కాస్ పైన మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసే యోచనపై క్యాబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఋషికొండ ప్యాలెస్‌ను వినియోగంలోకి ఎలా తీసుకురావాలి అనే అంశంపై చర్చించాలని తెలిపారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఋషికొండ ప్యాలెస్‌ను సందర్శించి అభిప్రాయలు చెప్పాలని మంత్రులతో ముఖ్యమంత్రి అన్నారు.



## హెచ్‌సియులో విద్యార్థుల సంబరాలు

మొదటి పేజీ తరువాయి...

హెూరెత్తాయి. ఇన్నిరోజులుగా తాము చేస్తోన్న నిరసనలకు అనుకూలంగా సుప్రీం స్పందించడంతో విద్యార్థులంతా వర్షంలోనే పాటలు పాడుతూ సంబరాలు చేసుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో వైరలవుతోంది. సుప్రీం ఆదేశాలతో బీఆర్ఎస్ నేతలు సైతం 'ఇది విద్యార్థుల విజయం' అంటూ పోస్టులు పెడుతున్నారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు రాహుల్ హామీ

న్యూఢిల్లీ ఏప్రిల్ 3 (నిఘా న్యూస్): బీసీ రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో కొట్లాడుతామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. గురువారం పార్లమెంట్‌లో అగ్రనేతలు సోనియా,రాహుల్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల బృందం కలిసింది. బుధవారం జంతర్ మంతర్ లో బీసీ రిజర్వేషన్ల ధర్నా వివరాలను పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు, విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ అగ్రనేతలకు వివరించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల విషయంలో అనుసరిస్తున్న వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వెన్నంటే ఉన్నారని అన్నారు. మేలు చేస్తే మరచిపోరని చెప్పారు. రిజర్వేషన్లు బడుగు బలహీన వర్గాల్లో జీవితాల్లో మార్పులు తెస్తాయని అన్నారు. మరింత కష్టపడి అందరికీ సంక్షేమ ఫలాలను పంచాలని సూచించారు. ఈ సందర్భంగా తనను కలిసి రాష్ట్ర నాయకులను సోనియా గాంధీ ఆప్యాయంగా పలకరించారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

మొదటి పేజీ తరువాయి...

ఆ అంశానికి సరిపోదని సింఘ్వి కోర్టుకు తెలిపారు. దీంతో రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుని అనర్హత విధించిందని జస్టిస్ గవాయ్ తెలిపారు. మీ దృష్టిలో రీజనబుల్ టైమ్ అంటే ఏంటి అని సింఘ్విని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. న్యాయవాదులు ఇలాంటి కేసుల విషయంలో వ్యవహరించే విధానం చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. సుప్రీంకోర్టుకు వచ్చిన తర్వాత న్యాయవాదుల తీరు పూర్తిగా మారిపోతోందని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఇటీవల సీఎం అసెంబ్లీలో మాట్లాడిన మాటలను కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది మరోసారి ప్రస్తావించారు. తెలంగాణలో ఉప ఎన్నికలు రావని, స్పీకర్ తరపున కూడా చెపుతున్నా అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను న్యాయవాది ప్రస్తావించారు. అసెంబ్లీలో మాట్లాడితే ఏ కోర్టు నుంచి అయినా రక్షణ ఉంటుందని వ్యాఖ్యానించారని న్యాయవాది అన్నారు. దీంతో ముఖ్యమంత్రి కనీసం స్వీయ నియంత్రణ పాటించలేరా అని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. గతంలో కూడా ఇలాంటి ఘటనే జరిగిందని, ఆ తర్వాత కూడా ఇలాగే వ్యవహరిస్తే ఎలా అని జస్టిస్ గవాయ్ అన్నారు. దీంతో అభిషేక్ మను సింఘ్వి మాట్లాడుతూ ప్రతిపక్షం నుంచి అంతకు మించిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. ఇప్పుడు అవన్నీ అప్రస్తుతం అని ధర్మాసనం పక్కన పెట్టింది. సీఎం మాటలు కోర్టు దిక్కారం కింద తీసుకోవాల్సి వస్తుందని జస్టిస్ గవాయ్ అన్నారు. మేము సంయమనం పాటిస్తున్నామని, మిగతా రెండు వ్యవస్థలు అదే గౌరవంతో ఉండాలని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. స్పీకర్‌కు పిర్యాదు చేసిన తర్వాత కోర్టులో కేసులతో తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని చూసారని సింఘ్వి అన్నారు. సింగిల్ జడ్జి ఇచ్చిన సూచనలను సానుకూలంగా తీసుకుని ఉంటే కేసు ఇక్కడివరకు వచ్చేది కాదని జస్టిస్ గవాయ్ అభిప్రాయపడ్డారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి విచారణకు వచ్చిన తర్వాతే నోటీసులు ఇచ్చారని గవాయ్ అన్నారు. ఈ క్రమంలో మణిపూర్ వ్యవహారం, రాణా కేసుతో పాటు మరికొన్ని అంశాలను అభిషేక్ సింఘ్వి కోర్టుకు వివరిస్తూ వాదనలు ముగించారు. అభిషేక్ మను సింఘ్వి వాదనలు ముగియడంతో.. పిటీషనర్ల తరపున కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది ఆర్యామ సుందరం మరోసారి చివరి వాదనలు వినిపించారు. మహారాష్ట్ర వ్యవహారం సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ నిర్ణయంపై సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చిందన్నారు. స్పీకర్‌కు తగిన ఆదేశాలు ఇవ్వడానికి సుప్రీంకోర్టుకు అన్ని అధికారాలు ఉన్నాయన్నారు. సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ తప్పక తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని రాజ్యాంగ ధర్మాసనం తీర్పులో పేర్కొందని న్యాయవాది ఆర్యామ సుందరం అన్నారు. జనవరిలో సుప్రీంకోర్టు విచారణ ప్రారంభించాక స్పీకర్ నోటీసులు ఇచ్చారని, మూడు వారాలు సమయం ఇచ్చారని, ఆ మూడు వారాల సమయం కూడా పూర్తి అయిందని న్యాయవాది ఆర్యామ సుందరం అన్నారు. నోటీసులు పంపిన సమాచారం కూడా ప్రతిపక్ష నేతకు ఇవ్వలేదని న్యాయవాది పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు మరోసారి ప్రస్తావించారు. దీనిపై న్యాయవాది ముకుల్ రోహత్గీ అభ్యంతరం చెప్పారు. ధర్మాసనం కూడా తాము ఆ విషయంలోకి వెళ్లడం లేదని స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ పిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణ సుప్రీంకోర్టులో ముగిసింది. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది. అయితే 8 వారాల్లోగా తీర్పు ఇవ్వాలని సుప్రీం కోర్టును న్యాయవాది ఆర్యమ సుందరం కోరారు

## రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

మొదటి పేజీ తరువాయి...

ఆమోదించినట్లుగా వ్యాఖ్యానించారు. దిగువ సభలో బిల్లును బుల్డోజర్ చేశారని చెప్పారు. అలాగే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును కూడా రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేందుకే సభలోకి తీసుకొస్తున్నారని సోనియాగాంధీ ధ్వజమెత్తారు. మోడీ నిర్ణయాలు కారణంగా దేశం అగాధంలోకి నెట్టబడుతోందని.. ఈ నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగం కాగితంపైనే ఉంటుంది.అందుకే దాన్ని బుల్డోజర్ చేయడమే బీజేపీ లక్ష్యమని పేర్కొన్నారు. న్యాయం కోసం ఎంపీలంతా కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇక పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశమే ఇవ్వడం లేదని.. తరచుగా గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించింది. బుధవారం బిల్లుపై పార్లమెంట్‌లో వాడీవేడీగా చర్చ జరిగింది. దాదాపు 12 గంటల పాటు- అధికార-ప్రతిపక్ష సభ్యులు ప్రసంగించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత బిల్లు ఆమోదం కోసం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ఓటింగ్ నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా ఓటింగ్ పడడంతో ఆమోదం పొందింది. బిల్లుకు అనుకూలంగా 282 మంది ఓటు- వేయగా 232 మంది సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. ఇక గురువారం ఈ బిల్లు రాజ్యసభకు రానుంది. ఇక్కడ కూడా దాదాపు 8 గంటల పాటు చర్చ జరగనుంది. వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసేలా ఈ కొత్త బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈమేరకు 1995 నాటి వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్ల మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లుప్రభుత్వ వర్గాలు చెప్పాయి. ఈ బిల్లును గతేడాది ఆగస్టులోనే కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అప్పుడు దీనిపై విపక్షాల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పరిశీలనకు పంపింది. ఈ కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది.

## పాస్టర్ ప్రవీణ్ మరణంపై కుటుంబ సభ్యులకు విశ్వాసం కలిగినా....

# జగన్ అనుమానాలు తీరడం లేదు

మొదటి పేజీ తరువాయి...



నిర్మిస్తానని అన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వంలో పేదలందరికీ ఉచితంగా ఇంటి పట్టాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దశాబ్దాలుగా నివాసం ఉంటున్న చోటే పట్టాలు ఇవ్వాలని కోరారు. మొదటి విడతగా మూడు వేల మందికి ఇంటి పట్టాలు ఇస్తున్నామన్నారు. అయితే, తాను మొదటిసారి మంగళగిరిలో పోటీచేసి ఓడిపోయా, మొదటి రోజు బాధపడినా మరుసటి రోజు నుంచి ప్రజల మనసులో గెలవాలని పని చెయ్యడం మొదలు పెట్టానని మంత్రి లోకేష్ వెల్లడించారు. 2024లో నన్ను గెలిపించాలని కోరా. ఎవరూ ఊహించని విధంగా రికార్డు మెజారిటీతో నన్ను గెలిపించారని మంత్రి నారా లోకేష్ తెలిపారు. స్వచ్ఛ మంగళగిరి పేరుతో దేశంలో ఈ నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా తయారు చేయాలని పని చేస్తున్నాను. మంగళగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంగళగిరిలో అత్యంత ఆధునిక వసతులతో వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తాం, ప్రభుత్వ నిధులతో పాటు దాతల సహకారంతో అభివృద్ధి పనులు చేపడతానని అన్నారు. మంగళగిరి చేనేతలు, స్వర్ణకారుల కోసం ప్రత్యేక నిర్మాణాలు చేపడతామని నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో జేసీబీ పాలన పోయి పేదలకు పట్టాలిచ్చే ప్రభుత్వం వచ్చిందని మంత్రి నారా లోకేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 10నెలల్లో మంగళగిరిలో తొలి పట్టాకు శ్రీకారం చుట్టామన్నారు. లోకేష్ గెలిస్తే మంగళగిరిలో ఉన్న ఇళ్లు పీకేస్తారంటూ చేసిన అసత్య ప్రచారం నోర్లు 10 నెలల్లో మూయించామని తెలిపారు. మూడు దశల్లో అన్ని సమస్యలు పరిష్కారం చేసి తీరుతామని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే కీలక హామీ మంగళగిరి నుంచి ప్రారంభిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తొలిదశలో మూడు వేల మందికి మంగళగిరిలోనే ఇళ్ల పట్టాలు, బట్టలు పెట్టి మరీ అందిస్తున్నామన్నారు. అధికారంలో లేనప్పుడే సొంత ఖర్చులతో 26 సంక్షేమ పథకాలు అందచేశామని అన్నారు. స్వచ్ఛ మంగళగిరి పేరిట స్వచ్ఛతలో మంగళగిరి దేశంలో మొదటి స్థానంలో ఉండేలా కృషి చేస్తున్నామన్నారు. ఇటీవల మంత్రివర్గంలో ఆమోదం పొందిన 100 పడకల ఆసుపత్రికి త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల సాయంతో 50కి పైగా పథకాలు మంగళగిరిలో అమలయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. అన్ని రంగాల్లో మంగళగిరిని నెంబర్ 1 స్థానంలో నిలబెట్టేందుకు స్థానిక ఎమ్మెల్యేగా కృషి చేస్తున్నానని తెలిపారు. రెడ్ బుక్ కోసం పోలీసులు పనిచేస్తే తప్పేముందని మంత్రి ప్రశ్నించారు. చట్టవిరుద్ధంగా పని చేసిన వారిని రెడ్ బుక్‌లో చేర్చుతామని నాడు చెప్పా ఇప్పుడు పోలీసులు చట్ట ప్రకారం పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం పోయి తిరిగి అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతోందన్నారు. రెడ్ బుక్ దెబ్బకి ఒకరికి గుండెపోటు వస్తే మరొకరు చెయ్యి విరకొట్టు కున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ కుట్రల పట్ల ప్రభుత్వంతో ప్రజలూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కుల, మత ప్రాంత విద్వేషాలు రెచ్చగొట్టడంలో వైసీపీ నేతలు ఆరితేరారని మండిపడ్డారు. అందుకే ఫాస్టర్ ప్రవీణ్ మరణం దర్యాప్తుపై ఆయన కుటుంబసభ్యులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నా, వైసీపీ రాజకీయ లబ్ది పొందాలని చూస్తోందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కుట్రలకు ఆ పార్టీ వెనుకాడదన్నారు. సొంత తల్లి, చెల్లికి సమాధానం చెప్పుకోలేని జగన్ ఇక ప్రజలకు ఏం చెప్తారని ప్రశ్నించారు. విజనరీ, పిజనరీకి తేడా ప్రజలు గమనిస్తున్నారన్నారు. విజనరీ భవిష్యత్తు తరాలు గురించి ఆలోచించి ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందిస్తారన్నారు. నాడు కంప్యూటర్‌లు అన్నం పెడతాయా అని విమర్శించిన వాళ్ళు ఉన్నారని అన్నారు. 90వ దశకంలో చంద్రబాబు ఏం చేశారో ఇప్పుడు చాలా మంది సమీక్షిస్తున్నారన్నారు. పీజనరీ చూపు ఎప్పుడు జైలు వైపు, విధ్వంసం వైపే ఉంటు-ంది కాబట్టి పీ4 ఫలాలు తెలియవంటూ మంత్రి లోకేష్ వ్యాఖ్యలు చేశారు. కాగా మంగళగిరిలో దశాబ్దాల సమస్యకు 10 నెలల్లో పరిష్కారం చూపారు మంత్రి లోకేష్. మొదటి విడతలో ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న మూడు వేలమందికి శాశ్వత పట్టాలు అందజేయనున్నారు. స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందచేసేలా లోకేష్ ప్రణాళికలు రూపొందించారు. 12వ తేదీ వరకు నియోజకవర్గంలో మన ఇల్లు - మన లోకేష్ కార్యక్రమాన్ని మంత్రి లోకేష్ స్వయంగా చేపట్టనున్నారు.

## దొడ్డి కొమరయ్యకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నివాళులు



**మల్లాపూర్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** తెలంగాణ చైతన్య జ్వాల, సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా వారికి మల్లాపూర్ డివిజన్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద గల బీరప్ప దేవాలయం ముందు ఉన్న ఆయన విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తిని పుణికి పుచ్చుకొని సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు పునరంకితమవుదామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, సాయి జెన్ శేఖర్, హమాలీ శ్రీనివాస్, గట్టయ్య, బక్కయ్య వీర స్వామి, మల్లేష్ బండి లింగం తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**పెబ్బేరు, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండల నూతన ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన యుగేందర్ రెడ్డిని మండల కాంగ్రెస్ నాయకులు గురువారం పెబ్బేరు పోలీస్ స్టేషన్లో ఎస్సైని శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం మీ సేవలు అమూల్యమైనవని, ప్రజా సమస్యల పరిష్కారానికి న్యాయపరంగా కృషి చేయాలని ఎస్సైని కోరారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పెబ్బేరు మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలందరికీ న్యాయం చేస్తానని పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదారులకు సమన్వయం అందిస్తూ సమస్యలు పరిష్కరిస్తూ శాంతిభద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానని అలాగే శాంతిభద్రతలకు మండల ప్రజలందరూ వివిధ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు.సన్మానించిన కాంగ్రెస్ నాయకులకు ఎస్సై ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మండల ట్రస్మా అధ్యక్షుడిగా విజయేందర్ రెడ్డి




**ఉప్పల్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** ఉప్పల్ మండల్ ట్రస్మా ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలలో సర్ మౌంట్ స్కూల్ ఫౌండర్ బాణాల విజయేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా విజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల సమస్యలను వాటిని అధిగమించే దిశగా పరిష్కారాలను చేస్తానని, ఉప్పల్ మండల ట్రస్మా స్కూల్స్ అభివృద్ధికి ఎల్ల వేళలా కృషి చేస్తానని అన్నారు. ఈ ఎన్నికల్లో ఎలక్షన్ ఆఫీసర్ గా మేడ్చల్ మల్కాజ్గిరి ట్రస్మా ప్రెసిడెంట్ నాగరాజు వ్యవహరించారు. ఈ ఎన్నికలలో జనరల్ సెక్రెటరీగా జాన్సన్ జాన్ మాథ్యూ, ట్రెజరర్ గా సత్యనారాయణ ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసినటువంటి నాగరాజు, షేక్ మదర్, సతీష్, శ్రీనివాస్ దన్ సాగర్ సత్యనారాయణ జాన్సన్ ఇస్మాయిల్ , అల్తాఫ్ ఐవీ రెడ్డి నితేందర్ చందన శ్రావ్య, రాజు, గోపి పాల్గొన్నారు.

## నాచారంలో జలమయమైన రాఘవేంద్ర నగర్ రోడ్డు




**నాచారం, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** నాచారంలో గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి జాన్సన్ గ్రామర్ స్కూల్ రోడ్డు పూర్తిగా జలమయం అయింది. దీనికి కారణం అయిన పాత బాక్స్ డ్రైన్ పూర్తిగా పూడికతో నిండి ఉండడం వల్ల వచ్చిన నీళ్లు వెళ్లకుండా అక్కడే ఉంటున్నాయి. ఈ స్థానంలో ఒకటిన్నర అడుగుల వర్షపు నీరు నిలవడంతో ప్రజలు ఇబ్బందుల పాలైనారు. డ్రైయిన్ లైన్ నిర్మాణం చేపట్టితే కనుక ఈ సమస్య పరిష్కారం అవుతుంది. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి తాత్కాలికంగా అధికారులతో కలిసి నీళ్లు వెళ్లే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది. ఈ సమస్యను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి తొందరలోనే పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్, నాచారం డివిజన్ మాజీ అధ్యక్షులు మేకల ముత్యంరెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడలో అక్రమ నిర్మాణాలకు అధికారుల అండ




**దమ్మాయిగూడ, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అధికారుల అండగ దండాలతో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగిస్తున్న అక్రమ నిర్మాణదారులు పట్టించుకొని ఉన్నతాధికారులు చోద్యం చుతున్న ప్రభుత్వం పెద్దలు. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు అధికారుల అండదండలతో జోరుగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని స్థానికులు ఆరోపించారు. అక్రమంగా పెంట్ హౌస్లు, అక్రమ గెస్ట్ హౌస్లు, అక్రమ సెల్లార్లు, అక్రమ షెడ్లు ఇలా చెప్పుకుంటూపోతే పెద్ద లిస్టు ఉందని, అధికారులను కలుస్తే ఎలాంటి నిర్మాణాలైనా చేసుకునే వెసులుబాటు ఉందని అధికారుల తీరు చూస్తేనే అర్థం అవుతుందని, అధికారుల ఆదాయం పెరుగుతుంది, ప్రభుత్వ ఆదాయం తగ్గుతుంది అనడంలో సందేహం లేదన, ఇలాంటి అధికారుల వలన ప్రభుత్వానికి ఆదాయం రోజురోజుకీ తగ్గుతుంది అనడంలో సందేహం లేదని, ఇప్పటికైనా ఉన్నతాధికారుల స్థానిక అధికారులపై చర్యలు లేనట్లయితే మరిన్ని అక్రమ నిర్మాణాలు పెరిగే అవకాశం ఉందని ప్రభుత్వానికి ఆదాయం భారీగా గండి పడుతుందని, వీటిని చూస్తేనే అర్థమవుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక అధికారులను వివరణ అడగగా కూల్చేస్తాం, నోటీసులు ఇచ్చాం అని ఈ తతంగం రోజు జరుగుతుండడం విడ్డురంగ ఉందని, అధికారులు రోజు రోజుకు అవినీతికి పాలుపడుతున్నారని అనడంలో సందేహం లేదని అధికారుల తీరు పట్టి తెలుస్తుందని స్థానిక ప్రజలు అన్నారు. అధికారుల అలసత్వం ప్రదర్శిస్తున్నారని ప్రభుత్వ పెద్దలు ఎన్ని హేచ్చరికలు ఇచ్చిన అధికారులల్లో మార్పు కనిపించడం లేదని అనడం ఎలాంటి అతిశోక్తి లేదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు లేకుంటే అధికారుల పై ప్రభుత్వ పెద్దలకు నమ్మకం సన్నగిల్లడం తథ్యమని, అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

# ప్రతి పేదింటింకీ సన్న బియ్యం సర్కారు లక్ష్యం

### భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్



**భువనగిరి, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** ప్రతి పేదింటికి సన్న బియ్యం అందివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నూతన పథకానికి శ్రీకారం చుట్టిందని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. గురువారం భువనగిరి పట్టణంలోని పలు షాపులలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, తంగళ్ళపల్లి రవికుమార్ పిసిసి సభ్యులు, మాజీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేశంతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరా గాంధీ పేదోళ్లకు కడుపుకు తిండి, ఉండటానికి ఇల్లు కట్టుకోడానికి బట్ట, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆలోచనతో పేదోళ్ళు సన్నబియ్యం తినాలనే ముఖ్య లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ పడగల ప్రదీప్ రేణుక, గుర్రాల శీను, బెండే లాల్ రాజ్, ఉడత రమేష్, సిరిపంగ నాగరాజు, గోపే శివ కుమార్, తాడూరి నరసింహ, వద్దుర్ల కృష్ణ యాదవ్, పిట్టల బాలరాజ్, బర్రె నరేష్, కూర నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కురుమలకు పార్టీలు 10 శాతం టికెట్లు కేటాయించాలి

### కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి



**ఉప్పల్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 98 వ జయంతి ఉత్సవాలను ఉప్పల్ రింగు రోడ్డు వద్ద ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కురుమ సంఘం కార్యదర్శి హైకోర్టు న్యాయవాది గొరిగే మల్లేష్ కురుమ మాట్లాడుతూ ఐక్యంగా ఉండి రాజ్యాధికారం కోసం అందరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. జనాభాలో కురుమలు 10 శాతం ఉన్నారని, అన్ని రాజకీయ పార్టీలు కురుమలకు 10 శాతం టికెట్లు ఇచ్చి స్థానిక ఎన్నికలలో సహకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్, రాష్ట్ర బీజేపీ నాయకులు గొరిగే కృష్ణ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య కురుమ ఆశయాలు సాధించడానికి పోరాటం చేయాలని సూచించారు. ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు చిందం వెంకటేశ్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని అందరు కులజుల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ జోన్ అధ్యక్షులు రేవు కృష్ణ కురుమ, జోన్ ఉపాధ్యక్షులు గొరిగే పెద్ద మల్లేష్ కురుమ, వెలుగు గుట్ట దేవాలయం చైర్మన్ జన్ని రఘు కురుమ, కొండ్ర హనుమంతు కురుమ,ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు చిందం వెంకటేష్ కురుమ, కొల్లు బాలరాజు కురుమ,ఉప్పల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల కృష్ణ కురుమ, సలహాదారు గొరిగే ఐలయ్య కురుమ, కోశాధికారి సాగ పెంటయ్య కురుమ, గొరిగే చిన్న నరసింహ, బట్కిర్ బీరప్ప కురుమ, మోటే నరసింహ కురుమ, మేకల జ్ఞానేశ్వర్ కురుమ, ప్రచార కార్యదర్శి కర్రె శ్రీనివాస్ కురుమ,నోముల మైసయ్య కురుమ,యూత్ ప్రెసిడెంట్ ముత్యంగారి రాకేష్ కురుమ, గొరిగే ఐలేష్ కురుమ, కర్రె రాజు కురుమ, కౌశిక సత్యనారాయణ కురుమ, గొరిగె మహేష్ చంద్ర కురుమ, గొరిగే శివాజీ కురుమ, గొరిగే మహేష్ కురుమ, సోము బాలకృష్ణ కురుమ, శాగలక్ష్మణ్ కురుమ, కరికే మహేష్ కురుమ, కరికే నాగరాజు కురుమ, బర్ల బాలరాజ్ కురుమ, బండ సురేష్ కురుమ, గొరిగే శ్రీకాంత్ కురుమ, పరశురాం కురుమ, సుధాకర్ కురుమ, మరాఠీ శ్రీను కురుమ,గొరిగే భరత్ కురుమ,గొరిగే నాగమణి కురుమ, సోము బాలమణి కురుమ, బండారి మంజుల కురుమలు పాల్గొన్నారు.

# గ్లకోమా వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

### సరోజినీ దేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.మోదిని




**మెహదీపట్నం, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** గ్లకోమా కంటి వ్యాధిపై ప్రజలందరిలో అవగాహన కలిగి ఉండాలని గత మార్చి నెలలో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని నగరంలోని సరోజినీ దేవి ప్రభుత్వ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్లకోమా వారోత్సవాల్లో భాగంగా గత మార్చి నెలలో రాష్ట్ర గవర్నర్, ఆరోగ్యశాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా ఆధ్వర్యంలో సరోజినీ దేవి ఆసుపత్రి నుండి, రాష్ట్ర సచివాలయం వరకు 1500 మందితో మహా ర్యాలీ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. సమావేశాలు నిర్వహించి వైద్య సిబ్బందికి, ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. కరపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. పీజీ విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను ప్రదానం చేయడం జరిగిందని వెల్లడించారు. బి.ఎస్సి నర్సింగ్ విద్యార్థినిలకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందించడం జరిగిందని తెలిపారు. ప్రతి సంవత్సరం మార్చి నెల రెండవ వారంలో గ్లకోమా వారోత్సవాలను పురస్కరించుకుని విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని స్పష్టంగా వివరించారు. ముందస్తు అవగాహనతో కంటి అనారోగ్యాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటారన్నదే ప్రభుత్వ ఆశయం అని తెలిపారు. వారోత్సవాలను పురస్కరించుకుని ఆరు రోజులపాటు గ్లకోమా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు. 40 సంవత్సరాలు పైబడిన మహిళలకు, మగవారికి నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా. 65 మందికి గ్లకోమా వ్యాధి నిర్ధారణ అయిందని, వారందరికీ వైద్య సేవలు అందించడం జరిగిందని వివరించారు. మాత్రలు, చుక్కల మందు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. 40 సంవత్సరాలు పైబడిన వారు ప్రతి నాలుగు నెలలకు ఒకసారి కంటి వైద్య నిపుణులను సంప్రదించి గ్లకోమా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకోవడం శ్రేయస్కరమని కంటి వైద్య విభాగపు అధికారి డాక్టర్ వెంకటరత్నం ప్రజలకు హితబోధ చేశారు. గ్లకోమా లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే మాత్రం నిశ్శబ్దంగా అంధత్వం కలిగిస్తుందని స్పష్టం చేశారు.

# మీర్పేటలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం

- సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని నిరసన
- మీర్పేట్ బిజెపి అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి




**బాలాపూర్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** పర్యావరణానికి హాని కలిగిస్తూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని వేలం వేసే ప్రక్రియను వ్యతిరేకిస్తూ ప్రజాస్వామ్య యుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టులకు పాల్పడుతుందని మీర్పేట్ బిజెపి అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి అన్నారు. గురువారం మీర్పేట్ కార్పొరేషన్ బీజేవైఎం బిజెపి ఆధ్వర్యంలో మీర్పేట్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మని దహనం చేస్తుండగా మీర్పేట్ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. అధ్యక్షుడు మాట్లాడుతూ విద్యార్థుల పక్షాన నిలిచి పోరాడతామని గతంలో ఉన్న బిఆర్ఎస్, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు భూములను అమ్మడమే లక్ష్యంగా పెట్టుకున్నాయని అన్నారు. కాంగ్రెస్ అవలంబిస్తున్న చర్యలను తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లెల గూడ బీజేపీ అధ్యక్షులు తులసి ముఖేష్ ముదిరాజ్, గాజుల మదు, రాఘవేందర్, రవీందర్ రెడ్డి, ప్రదీప్, రాజశేఖర్, విక్కిసాగర్, గోలి శ్రీనివాస్ రెడ్డి, సాధు, వేణుగోపాల్ రెడ్డి, భాస్కర్, మనీష్, ముదిరాజ్, శశి ముదిరాజ్ నిఖిల్ సింగ్, శ్రీనివాస్, భరత్ సింహ, నవీన్ గౌడ్, వినయ్ పాల్గొన్నారు.

## ఏ ఐ ఆర్ ఎస్ టి ఎ కార్యదర్శిగా డాక్టర్.శేఖర్ బాబు

### సన్మానించిన మాజీ కౌన్సిలర్ కేశవరం



**మల్లాపూర్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** ఆల్ ఇండియా రైల్వే సిగ్నల్ టెలి కమ్యూనికేషన్ స్టాఫ్ అసోసియేషన్ (ఏ ఐ ఆర్ ఎస్ టి ఎస్ ఏ) డివిజనల్ కార్యదర్శిగా మల్లాపూర్ అన్నపూర్ణ కాలనీకి చెందిన డా.కటార్ల శేఖర్ బాబు నియమితులయ్యారు. కార్యదర్శిగా నియమితులైన డాక్టర్ శేఖర్ బాబును మల్లాపూర్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు ఆధ్వర్యంలో డాక్టర్ శేఖర్ బాబును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేశవరం ఆంజనేయులు మాట్లాడుతూ శేఖర్ బాబు మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని, పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. ఆయన రైల్వే శాఖలో విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. డాక్టర్ శేఖర్ బాబు రైల్వే శాఖలు చేసిన సేవలకు ఎన్నోసార్లు ప్రశంసా పత్రాలు అవార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి యాదగిరి బి.మహేష్ న్యాయవాది రవి తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం ఘనత ప్రధాని మోడీదే: బీజేపీ



**చిలుకానగర్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు గొప్ప వరమని ప్రధాని నరేంద్ర మోడీ చొరవతోనే రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరుగుతుందని బిజెపి సీనియర్ నాయకులు పేర్కొన్నారు. గురువారం చిలుకా నగర్ డివిజన్ ఆదర్శనగర్ కాలనీలోని చౌక ధరల దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ గొంగులూరి శ్రీనివాస శర్మ, పర్వేష్ సింగ్, ఎం సతీష్ కుమార్, దేవసాని బాలచందర్, పుప్పాల వెంకటేష్, పి రామరాజు యాదవ్, అజయ్ గుప్తా, పలుగుల యాదగిరి, ఆకుల ఆంజనేయులు, విద్యాసాగర్, పురుషోత్తం రెడ్డి, ఏ సూరి యాదగిరి, రాజు, ఆది, శ్రీనివాస్ చారి, పాండు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ఐదు కిలోల సన్న బియ్యం ఇస్తుందిని దానికి కేవలం ఒక కిలో బియ్యం రాష్ట్ర ప్రభుత్వం కలిపి మొత్తం ఆరు కిలోల బియ్యం లబ్దిదారులకు వస్తున్నాయని కానీ మొత్తం తామే ఇస్తున్నట్లు రేవంత్ సర్కారు గొప్పలు చెప్పు కోవడం సిగ్గుచేటని సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిది అని బిజెపి నాయకులు విమర్శించారు.

## మహనీయుల బాటలో పయనిద్దాం

### రాజేంద్రనగర్ సర్కిల్ జైభీమ్ జైరామ్ జయంతి ఉత్సవ కమిటీ



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 3 (నిఘాన్యూస్):** మహనీయుల బాటలో ప్రతి ఒక్కరూ పయనించాల్సిన అవసరం ఉందని బుద్వేల్ గ్రామ మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్,ఉప్పరపల్లి కాంగ్రెస్ నాయకుడు సామ ఇంద్రపాల్ రెడ్డి అన్నారు.డాక్టర్ బాబు జాగ్జీవన్ రాం, డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ ఉత్సవాలకు రావాలని ఇరువురిని కలసి ఆహ్వాన పత్రికను అందజేసిన రాజేంద్రనగర్ సర్కిల్ జైభీమ్ జైరామ్ జయంతి ఉత్సవ కమిటీ- 2025,సభ్యులు. ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం, ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, కో,శాధికారి మంగాలారం శ్రీనివాస్, మహనీయుల జయంతి ఉత్సవాల వ్యవస్థపాక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వనం నర్సింహా మాదిగ, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కన్వీనర్ మాద్దిలేటి మాదిగ, గడ్డంసామెల్,మాజీ అధ్యక్షులు గోల్కొండ రాజ్ కుమార్,పంభాల రాజు,ఎడ్లకాడి చంద్ర శేఖర్,బర్ల సుమన్, కవ్వగూడెం గౌతమ్ బండారి సుదర్శన్,కోదూరి రాజు,తదితరులు ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

## నిజాంపేటలో దొడ్డి కొమురయ్యకు నివాళులు



**నిజాంపేట్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ బస్టాండ్ కూడలి వద్ద దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కురుమ సంఘం అధ్యక్షులు భూమేష్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ లింగారెడ్డి, జాన్సన్ ఆర్.బి.ఐ మేనేజర్ సురేష్ రాధాకృష్ణ సెట్ గడ్డ మిద్ది పోచయ్య పెద్దన్న గారి బీరుగొండ కురుమ సంగమేష్ ఒగ్గు లక్ష్మయ్య కట రాములు పటేల్ జింకల వెంకటేశం, జాల శంకర్ తిరుమల రెడ్డి ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ రజాక సంఘం అధ్యక్షులు మానెయ్య శ్రీనివాస్ దొర రాజు కిష్టయ్య ప్రశాంత్, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యోగాసనాలతో వ్యాధులు దూరం

- ఈనెల 5 నుంచి ప్రత్యక్షంగా, ఆన్ లైన్ లోనూ శిక్షణా తరగతులు
- ఆయుష్ యోగా కేంద్రం డైరెక్టర్.డా.సత్యారెడ్డి



**రామంతాపూర్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** ఆహార నియమాలతో నియమబద్ధమైన జీవనశైలి తగినంత విశ్రాంతితో పాటు నిత్యం యోగసాధన చేసిన వారు గుండె సంబంధిత వ్యాధుల నుంచి తప్పించుకో వచ్చని ఆయుష్ యోగా కేంద్రం డైరెక్టర్ డాక్టర్ దొడ్ల సత్యారెడ్డి అన్నారు. స్థానిక బాల భారతి స్కూల్ లో 'యోగాసనాలు వ్యాధుల నివారణ' అనే అంశంపై మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధిక రక్తపోటు మధుమేహం, ఉబకాయం, థైరాయిడ్, సైనస్ మైగ్రేన్ తలనొప్పి, కీళ్ల నొప్పులు తదితర వ్యాధులను యోగా థెరపీ ద్వారా నివారించవచ్చున్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రతిరోజూ ఉదయం సాయంత్రం, స్థానిక బాలభారతి పాఠశాలలో ప్రత్యక్షంగా ఆన్లైన్ ద్వారా శిక్షణ తరగతులు ఈనెల 5 నుంచి ప్రారంభిస్తు న్నామని ఆసక్తి కలిగిన వారు 9246173775 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## పిల్లల్లో క్రియేటివిటీని ప్రోత్సహించాలి

### ఏవే మారియా స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**రామంతపూర్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** రామంతపూర్ ప్రధాన రహదారిలోని ఏవే మారియా స్కూల్లో గురువారం పిపి వన్ నుండి ఒకటవ తరగతి వరకు ఉత్తీర్ణులైన విద్యార్థులకు పట్టాలు పంపిణీ చేసి గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ పిల్లల వైద్య నిపుణురాలు డా.సింధూర మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో ప్రతిభ సృజనాత్మ కత శక్తి ఉంటుందని వాటిని వెలికి తీయడానికి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ పిల్లలను చదివిస్తారని విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయానికి తగ్గట్టుగా క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఫాదర్ జయప్రతాప్ తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిఎంహెచ్ ఓ



**ఏటూరు నాగారం, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రోహీర్ పరిధిలోగల ఏటూరు నాగారం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంబి3 ని గురువారం డి ఎం హెచ్ ఓ డాక్టర్ గోపాలరావు సందర్శించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ ఎండ తీవ్రతకు కలిగే ఆరోగ్య సమస్యల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను, వాంతులు విరోచనాల నిరోధక మందులను, ఐవి ఫ్లూయిడ్స్ ను నిల్వ ఉంచుకోవాలని సిబ్బందికి తెలిపారు. ఇసుక క్వారీలలో, మిర్చి తోటలలో పనిచేసే కూలీలు, వ్యవసాయ కూలీలకు ఎండ తీవ్రతకు తీసుకునే జాగ్రత్తల పట్ల వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అవగాహన కల్పించాలని తెలిపారు. అంగన్వాడీ సెంటర్లలో, పాఠశాలలలో, ఉప కేంద్రాలలో, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను ఐవీ ఫ్లూయిడ్స్ ను అందుబాటులో ఉంచాలని వైద్యాధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో రోహీర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్. సుమలత ,పర్యవేక్షకురాలు గంగ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

### వామపక్ష యువజన విద్యార్థి సంఘాలు



**వలిగొండం, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల్ని కాపాడాలని నిరసనకు దిగిన విద్యార్థులపై లాఠీచార్జిని విద్యార్థి సంఘాలు ఖండించాయి. వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు చలో సెక్రటేరియట్ పిలుపు సందర్భంగా కార్యక్రమానికి వెళ్ళనీయకుండా తెల్లవారు జామున వలిగొండ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని. ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజ్ ఆగ్రహం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ సి యు భూములను అమ్మడాన్ని వెంటనే ఆపాలని, విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేసి వారిని జైలు నుండి విడుదల చేయాలని విద్యార్థులపై నిర్బంధం ఆపాలని విద్యార్థులపై లాఠీ చార్జ్ చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని వారు అన్నారు. ప్రభుత్వానికి ఆదాయం లేకపోతే ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని లేదా యువతకు నిరుద్యోగులకు నూతన పరిశ్రమల నెలకొల్పడానికి అవకాశాలు కల్పించాలని వస్తువుల ఉత్పత్తికి సంబంధించిన యూనిట్ల కోసం ప్రోత్సహించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందని తద్వారా ప్రభుత్వానికి ట్యాక్స్ రూపంలో ఆదాయం సమకూర్తుందని నిరుద్యోగులకు ఉపాధి కల్పించినట్లు అవుతుందని వారన్నారు.

## నేల స్వభావాన్ని బట్టి నీటిని ప్రతి చెట్టుకు అందించాలి

### పాకాల మండల ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ



**చంద్రగిరి, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం గోర్పాడు గ్రామంలోని మామిడి తోటలను చంద్రగిరి మండల ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండల ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ మాట్లాడుతూ ప్రస్తుతం మామిడి పెద్ద నిమ్మకాయ, కోడిగుడ్డు సైజు పరిమాణంలో ఉన్నాయని,రైతులు నేల స్వభావాన్ని బట్టి 7నుండి 10 రోజులకు ఒకసారి 300లీటర్ల నుండి 500లీటర్ల నీటిని ప్రతి చెట్టుకు అందించాల్సి ఉంటుందని తెలిపారు. చెట్లకు నీటిని కొందరు పాదులలో ఎక్కువ మంది రైతులు డ్రిప్ పద్ధతిలో పెట్టడం జరుగుతోందనీ తెలిపారు. డ్రిప్ లో నీరు పెట్టినప్పుడు రైతులు కొన్ని జాగ్రత్తలు పాటించాలనీ,డ్రిప్ లేటరల్ పైపును చెట్టు మొదలు చుట్టూ కాకుండా పాదులలో అమర్చుకుని నీటిని అందించాలని అన్నారు. చెట్టు కెనొపి పరిధిలో పిల్ల వేరు వ్యవస్థ ఉండి తగినంత నీటిని,పోషకాలను అందించడం జరుగుతుంది. అలా కాకుండా ప్రతి రోజూ నీరు అందించడం వలన ఈ వేరు వ్యవస్థకు గాలి తగలక,పోషకాలను అందించక పోవడం వలన సాధారణముగా పిందె రాలడం కంటే ఎక్కువ శాతం పిందె రాలడం,పురుగులు, తెగుళ్ళకు అనుకూల వాతావణంగా మారి కాయ నాణ్యత దెబ్బ తినే అవకాశం ఉంటుంది. రైతులు చెట్టుకు అవసరమైనంత మాత్రమే నీరు ఇవ్వాల్సి ఉంటుంది. కాయ నాణ్యత కోసం కాయ కోత కోసే 15 రోజుల ముందుగా చెట్లకు నీరు పెట్టడం ఆపివేయాలని తెలిపారు. తోటలలో ఎక్కడైనా తొడిమ కుళ్ళు,కాయ తొలుచు పురుగు,కాయలపైన బంక కారడం గమనించినప్పుడు నివారణకు రైతులు కాపర్ ఆక్సీ క్లోరైడ్3గ్రా.ఎసిపేట్ 1.5 గ్రా(లేదా) ఎమామెక్టిన్ బెంజోయేట్-0.5 గ్రా.కాల్షిబోర్(కాల్షియంబోరాన్) 2 గ్రా. జిగురు 0.5 మి.లీ.ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. పది సంవత్సరాల పైబడిన చెట్లకు 2 కేజీల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 250 గ్రా.యూరియా,500 గ్రా.పొటాష్ కలిపి చెట్ల పాదులలో వేసి నీరు పెట్టడం వలన,కాయ రంగు,రుచి,బ్రిక్స్ పెరిగి నాణ్యమైన పంట దిగుబడిని పొందవచ్చని గ్రామ రైతులకు సూచించారు.

## అంబర్ పేట లో కుండపోత వర్షం

### చెరువులను తలపించిన రోడ్లు ఇండ్లలోకి వరద నీరు చేరడంతో ఇబ్బంది పడ్డ జనం



**అంబర్ పేటం, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** గత కొన్ని రోజులుగా వేసవి ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న హైదరాబాద్ నగరవాసులపై వరుణుడు కరుణించాడు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలతో పాటు అంబర్ పేట నియోజకవర్గంలో భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో ప్రారంభమైన వర్షం రాత్రి వరకు ఏకధాటిగా కురిసింది. దీంతో నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాలు, బస్తీలు, కాలనీలు జలమయమయ్యాయి. అంబర్ పేట సిపిఎల్ రోడ్, మహంకాళి టెంపుల్, గోల్నాక చర్చి తదితర ప్రాంతాలలో రోడ్లు చెరువులను తలపించాయి. ప్రధాన రహదారులపై మోకాలి లోతు నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారి పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అంబర్ పేట ఫ్లైఓవర్ కింద భారీగా నీరు చేరింది. వరద నీరు చేరడంతో ఈ ప్రాంతంలోని రోడ్లన్నీ గోతులమయంగా మారాయి. జస్వాల్ గార్డెన్, డి మార్ట్, తిలక్ నగర్, నల్లకుంట రైల్వే ట్రాక్, చే నెంబర్, శంకర్ నగర్, గంగానగర్, గోల్నాక, ప్రేమ్ నగర్, బాపూనగర్ తదితర ప్రాంతాల్లో ఇండ్లలోకి, సెల్లార్లలోని వరద నీటితో ప్రజలు ఇబ్బంది పడ్డారు. భారీ వర్షాల నేపథ్యంలో అంబర్ పేట మండల రెవెన్యూ సిబ్బంది అప్రమత్తమయ్యారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం తహసిల్దార్ వీరాబాయి ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది కార్యాలయంలో అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపట్టారు. జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ ఎన్ఫోర్స్మెంట్ బృందాలు వాటర్ లాగిన్ ప్రాంతాలను సందర్శించి వరద నీరు సవ్యంగా వెళ్లేలా చర్యలు తీసుకున్నాయి.

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం

### చందన చెరువు కట్టపై దొడ్డి విగ్రహానికి కురుమ సంఘం నేతల నివాళులు



**బాలాపూర్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా చందన చెరువు కట్టపై ఉన్న దొడ్డి కొమరయ్య విగ్రహానికి కురుమ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పెద్ద కురుమ సిద్దాల భరత్, శల్వోజి బొడ్డు ధనరాజ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విగ్రహ దాతలు, మాజీ కార్పొరేటర్లు సిద్దాల లావణ్య బీరప్ప కురుమ, సిద్దాల పద్మ అంజయ్య, కురుమ సిద్దాల లార్డ్స్ బీరప్ప కురుమ, సిద్దాల మౌనిక శ్రీశైలం కురుమలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కురుమ సంఘం మాజీ అధ్యక్షుడు సిద్దాల మహేష్ కురుమ, జిల్లెల్ గూడా మాజీ వార్డ్ సభ్యులు సిద్ధల జంగయ్య కురుమ, బొడ్డు సత్తయ్య కురుమ, సిద్దాల శ్రీనివాస్ కురుమ, అచ్చిన అంజయ్య కురుమ, అచ్చిన జగదీష్ కురుమ, చినిగి రమేష్, కురుమ, బాలప్ప కురుమ, సురేష్ సిద్దాల కృష్ణ జిల్లెల్ గూడ, మీర్పేట్ కురుమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అగ్రీ వర్సిటీ టైంస్కేలు ఉద్యోగులకి మూడు లక్షల గ్రాట్యుటీ

### సిఎం చిత్రపటానికి పాలాభిషేకం



**రాజేంద్రనగరం, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ అగ్రీ వర్సిటీలో పనిచేస్తున్న టైంస్కేలు ఉద్యోగస్తుల దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పదవీ విరమణ ప్రయోజనాల అంశం నేటికి ఒక కొలిక్కి వచ్చింది. 2008వ సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, వ్యవసాయ శాఖమంత్రి ఎస్. రఘువీరారెడ్డి కాలంలో విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న వేలాది మంది కాంట్రాక్ట్ వ్యవసాయ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. ఆనాటి నుండి నేటి వరకు ఉద్యోగ భద్రత తప్ప మిగతా ఎలాంటి ప్రయోజనాలు లేకపోవటం,వాటి పరిష్కారానికి ఎలాంటి ప్రయత్నాలు జరగకపోవటం గమనార్హం. దాదాపు ప్రతి టైం స్కేలు ఉద్యోగి 35-40 సంవత్సరాలు విశ్వవిద్యాలయంలో సేవచేసి పదవీ విరమణ సమయంలో ఎలాంటి ఆర్థిక ప్రయోజనాలు లేక రిక్త హస్తాలతో నేటి వరకు పదవీ విరమణ చేయాల్సి వస్తుంది. ఇదే విషయాన్ని టైం స్కేలు ఉద్యోగస్తులు గత 17 ఎండ్ల నుండి ఎన్నో సార్లు విశ్వవిద్యాలయ యాజమాన్యానికి విన్నవించుకున్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. ప్రస్తుత ఉపకులపతి ప్రొ.అల్దాస్ జానయ్య పదవీ బాధ్యతలు తీసుకున్న తర్వాత టైంస్కేలు ఉద్యోగస్తులు అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్యను వారి దృష్టికి మరోసారి తీసుకువచ్చారు. విశ్వవిద్యాలయ యాజమాన్యం ఈ విషయాన్ని అధ్యయనం చేసి సానుకూలంగా స్పందిస్తూ గత నెల 25వ తేదీన జరిగిన విశ్వవిద్యాలయ పాలక మండలి సమావేశంలో చర్చించి ఒక నిర్ణయం తీసుకున్నారు. దీని ప్రకారం ప్రతి టైంస్కేలు ఉద్యోగికి పదవీ విరమణ సమయంలో మూడు లక్షల రూపాయల గ్యాట్యుటీ ఇవ్వాలని పాలక మండలి నిర్ణయించినట్లు ఉపకులపతి అల్దాస్ జానయ్య తెలిపారు. గురువారం విశ్వవిద్యాలయానికి సంబంధించిన వివిధ కళాశాలలు, పరిశోధనా సంస్థలలో పరిచేస్తున్న సుమారు 200 మంది టైంస్కేలు ఉద్యోగస్తులు విశ్వవిద్యాలయ పరిపాలనా భవనం ముందు సమావేశమై విశ్వవిద్యాలయ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపకులపతి జానయ్య,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన ఆలోచన మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభిప్రాయానికి అనుగుణంగా పాలక మండలి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## ముస్తాబాద్ లో దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ

- దొడ్డి కొమురయ్య చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి
- కుల మతాల కతీతంగా మహనీయుల బాటలో నడవాలి
- కురుమ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



**ముస్తాబాద్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ముందు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా యాదవ కురుమ సంఘం ఆధ్వర్యంలో కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. 1927 ఏప్రిల్ 3న తెలంగాణ రాష్ట్రం, జనగామ జిల్లా, దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలో సాధారణ గొర్రెల పెంపకం దార్ల కుటుంబంలో కొమురయ్య జన్మించారు. ఆ కాలంలో భూస్వాముల అరాచకం విపరీతంగా ఉండేది. హైదరాబాద్ సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు ఉస్మాన్ ఆలీ ఖాన్ అండ కలిగిన స్థానిక భూస్వాములు, దొరల అరాచకాల నుంచి విముక్తి కోసం సంస్థాన ప్రజలు వీరోచిత పోరాటం చేశారు. దీన్నే తెలంగాణా సాయుధ పోరాటంగా పిలుస్తారు. కొమురయ్య జయంతిని పురస్కరించుకుని నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు, జిల్లా నాయకులు అధికారులు,మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నల్లమలలో.. జాతీయ రహదారి పనులు వేగవంతం చేయండి

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కోరిన ఎంపీ బైరెడ్డి శబరి



**నంద్యాల, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** కర్నూలు నుండి రాజధాని అమరావతికి చేరుకునేందుకు కీలకమైన కర్నూలు - దోర్నాల 131 కిలోమీటర్ల దూరం 340 ci జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరణ చేసి పనులు జరుగుతున్నాయని, ఆత్మకూరు నుంచి ప్రకాశం జిల్లా దోర్నాల మధ్యలోని నల్లమల అరణ్యంలో ఘాట్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని ఎంపీ శబరి కోరారు. గురువారం ఢిల్లీలోని జాతీయ రహదారుల కేంద్ర మంత్రి కార్యాలయంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి నంద్యాల జిల్లా లో నిర్మాణంలో ఉన్న, నిర్మాణం చేయాల్సిన జాతీయ రహదారుల వల్ల రైతులు, సమీప గ్రామాల ప్రజలకు ఎదుర్కొంటున్న సమస్యలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. నందికొట్కూరు, శ్రీశైలం నియోజకవర్గం మండలంలో 340 సి కర్నూలు - దొర్నాల హైవేల కూడలిలో ఉన్న అండర్‌పాస్‌లు, క్రాసింగ్‌లు నిర్మించాలని కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు.

## తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డికి పురస్కారం




**తూప్రాన్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రాపర్టీ టాక్స్ వసూళ్లలో అనుకున్న లక్ష్యాన్ని 82.17 శాతం సాధించినందుకు గురువారం మున్సిపల్ కార్యాలయంలో సిడిఎంఏ, తూప్రాన్ మున్సిపల్ కమీషనర్ పాతూరి గణేష్ రెడ్డి బెస్ట్ అప్రిషియేషన్ అవార్డ్ అందజేయడం జరిగింది. ఇందులో చాకచక్యంగా పాల్గొన్న ప్రాపర్టీ టాక్స్ వసూళ్లలో అనునిత్యం అందరిని ఉత్తేజపరుస్తూ ముందుకు కొనసాగించిన మున్సిపల్ మేనేజర్ ఆస రఘువరన్, వార్డు ఆఫీసర్లు, జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, బిల్ కలెక్టర్లను, కంప్యూటర్ ఆపరేటర్లను కార్యాలయ సిబ్బందిని అభినందించారు.

## మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన సీఈవో



**మనోహరాబాద్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిషత్ కార్యాలయాన్ని జిల్లా సీఈఓ ఎల్లయ్య అధికారి ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. ముఖ్యంగా కార్యాలయాన్ని సందర్శించి రాజీవ్ యువ వికాసం సంబంధిత పత్రాలను ఆన్లైన్ లో నమోదు చేశారు. ఎంపిడిఓ కార్యాలయంలో సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి వాటికి సంబంధించిన ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ లను ఎప్పటికప్పుడు తీసుకోవాలని ఎంపిడిఓ. క్రృష్ణమూర్తికి అధికారికంగా సూచించారు. ఇందులో డిప్యూటీ సిఈఓ రంగాచార్యులు, ఎంపిఓ. శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరైనారు.

## సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన మంత్రి సీతక్క



**ఏటూరునాగారం, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలోని చిన్నబోయిన పల్లి గ్రామంలో గురువారం సన్న బియ్యం పథకాన్ని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ఈ పథకం అమలు జరుగుతుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అగ్రనేతలు సోనియమ్మ, రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సువర్ణ పాలనను సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్నారని అంతేకాకుండా పేద ప్రజలు సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా ఆలోచన చేసి సన్న బియ్యం పథకానికి సీఎం శ్రీకారం చుట్టారని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి,ఎంపీడీవో రాజ లక్ష్మి, గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వనపర్తి జిల్లా పెబ్బేరు ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన యుగేందర్ రెడ్డి గురువారం వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రావుల గిరిధర్ ను కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించారు. ఎస్ఐ యుగేందర్ రెడ్డికి ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు. పెబ్బేరు స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు కాపాడేందుకు కృషి చేయాలని సూచించారు.

*–పెబ్బేరు, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):*

# అమ్మాయి పుడితే పండుగ చేసుకోవాలి: కలెక్టర్

**ఖమ్మం, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** అమ్మాయి పుడితే ఇంటిల్లిపాదీ పండగ చేసుకోవాలని, అదృష్టం ఉన్న వాళ్లకు మాత్రమే ఆడపిల్లలు పుడతారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపుతూ గత బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ 'మా పాప – మా ఇంటి మణిదీపం' కార్యక్రమాన్ని రూపొందించి ప్రారంభించారు. ఇందులో భాగంగా కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలోని ఉండేటి అమృత సుధాకర్ దంపతులకు ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి గురువారం జిల్లా కలెక్టర్ వెళ్లి పాప తల్లిదండ్రులతో పాటు అత్తా, మామలను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా విద్య, వ్యాపార, ఆస్తి, అవకాశాలలో భాగం కల్పించాలని అన్నారు. అబ్బాయిలతో సమానంగా ఆడపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, మంచి విద్య, ఇతర ప్రాంతాలకు వెళ్లి ఏదైనా సాధించేందుకు అవకాశం, ప్రోత్సాహకాలు అందజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్ళి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలని తెలిపారు.పురుషుల మధ్య వ్యత్యాసం సమాజంలో



తొలగించాలని,అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టిన జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. భవిత కేంద్రంను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా కల్లూరు లోని చంద్రుపట్ల, మందలపాడు, తల్లాడ, కామేపల్లి మండలం గుంప్రేల గూడెం, కొత్త లింగాల, ఏన్కూరు, ఖమ్మం రూరల్ మండలంలో బారుగూడెం, కొణిజెర్ల, గాంధీ నగర్ కాలనీ, కొత్తూరు, కామ మార్బన్ మండలం ఇండస్ట్రీయల్ ఏరియా,చిమ్మపూడి, మధిర మండలంలో దెందుకూరు,మోటమర్రి, కేజీ సిరిపురం, మామునూరు,సత్తుపల్లి మండలం జవహర్ నగర్, లింగపాలెం-1,తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం జిల్లా చెరువు సంగారెడ్డి పాలెం-2 గ్రామాల్లో జన్మించిన ఆడపిల్లల తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి జిల్లా అధికారులు స్వీట్ బాక్స్, సర్టిఫికెట్ అందించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా అధికారులు మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ పి. సునీత, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, మత్స్య శాఖ సహాయ సంచాలకులు జి.శివప్రసాద్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ కే.నవీన్ బాబు, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి ఎంవి.మధుసూదనరావు, భూగర్భ, గనుల సహాయ సంచాలకులు ఆర్.సాయినాథ్, బీసీ అభివృద్ధి అధికారి జి.జ్యోతి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎన్.విజయలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి కే.రాం గోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధి అధికారి యన్.మాధవి, సిపిఓ ఏ శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి బి.కళావతి, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అబ్దుల్ అలీమ్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి టి.సునీల్ రెడ్డి, ఐసీడీఎస్ ఏసిడిపిఓ ఉషారాణి, మెప్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.మహేందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె.రవిబాబు, సీడీపీఓలు, ఏసీడీపిఓలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

### ఎమ్మార్పీఎస్ బాలాపూర్ మండల ఇన్చార్జ్ తొట్ల శ్రీనివాస్



**బాలాపూర్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని అధికారికంగా, ఘనంగా నిర్వహించాలని మీర్పేట్ మున్సిపల్ కమిషనర్ కు ఎమ్మార్పీఎస్ బాలాపూర్ మండల ఇన్చార్జ్ తొట్ల శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పలు కాలనీలలో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను శుభ్రం చేయించి, పెయింటింగ్ వేయించి, పూలతో అలంకరించి ఆయన జయంతి కార్యక్రమాన్ని వాడవాడల నిర్వహించాలని కోరారు. గత మూడు సంవత్సరాల నుండి మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల మహనీయుల విగ్రహాలకు జయంతి, వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించడం లేదని ఇప్పటికైనా అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముచ్చర్ల ఆనంద్ మాదిగ, ఆలంపల్లి అంజయ్య మాదిగ, కె.కృష్ణ మాదిగ, సీహెచ్ వెంకటేష్ మాదిగ, పగడాల వెంకటేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి బిజినెస్ గ్రూపు గ్లోబల్ ప్రెసిడెంట్ గా కొమురవెల్లి



**బాలాపూర్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** వ్యాపార నెట్వర్కింగ్ గ్రూపులలో అగ్రగామిగా ఉన్న వాసవి బిజినెస్ గ్రూప్ (వీబిజీ) కో ఫౌండర్ గా, గ్లోబల్ ప్రెసిడెంట్ గా కొమురవెల్లి మారుతిని నియమించారు. గురువారం సికింద్రాబాద్ లోని క్లాసిక్ గార్డెన్ లో జరిగిన విబీజీ ఆరో వార్షికోత్సవంలో ఈ మేరకు వీబీజీ ఫౌండర్ టీఎస్వీ ప్రసాద్, ఫౌండర్ మడిపడి రాజు ప్రకటించారు. కో ఫౌండర్స్ గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ గా ఊక సతీష్, సెక్రటరీ గా సంతోష్, ట్రెజరర్ గా సుమన్ ను నియమించారు. ఈ సందర్భంగా వీరిని పలువురు అభినందించారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** ఇల్లందులోని గోవింద్ సెంటర్ నందు వికలాంగుల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతుండడంతో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడానికి ఆయన అభినందించారు. తదుపరి వికలాంగులకు మజ్జిగ అందించిన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో పిఎస్ఆర్ యువసేన ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు అవునూరు గణేష్, ఇల్లందు పట్టణకాంగ్రెస్ నాయకులు శంకర్, యూసఫ్, చల్ల సముద్రం మాజీ సర్పంచ్ తాటి భిక్షం, పబ్బు, శివ, తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యను పరిష్కరించండి

### మాజీ డిప్యూటీ మేయర్ పూల పల్లి రాజేందర్ రెడ్డికి కాలనీవాసుల వినతి



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** బండ్లగూడ జాగర మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్, శాంతి నగర్ కాలనీలో త్రాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని సమస్యను పరిష్కరించాలని కోరుతు గురువారం జాగీర్ మాజీ డిప్యూటీమేయర్ పూల పల్లి రాజేందర్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. తాగునీటి సమస్య తీర్చాలని కోరగా, అందుకు సానుకూలంగా స్పందించిన డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్, సమస్యను పరిష్కరిస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.

# మేడ్చల్ లో దొడ్డి కొమురయ్య కురుమ జయంతి

**మేడ్చల్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** మేడ్చల్ పట్టణంలోని వివేకానంద విగ్రహం కూడలి వద్ద తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కోమురయ్య కురుమ 98వ జయంతి వేడుకలను మేడ్చల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ నేతృత్వంలో దొడ్డి కొమురయ్య కురుమ చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డితో కలిసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలి అమరుడు, తెలంగాణ రైతాంగా సాయుధ పోరాట యోధుడు,తెలంగాణ భగత్ సింగ్ దొడ్డి కొమురయ్య కురుమ భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం చిన్న వయసులోనే పోరాడి వీరమరణం పొందిన దొడ్డి కొమురయ్య జయంతి వర్ధంతి వేడుకలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని,నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహోన్నతవ్యక్తి దొడ్డి కొమురయ్య పోరాడితే పోయేది ఏమిలేదన్న తెగింపుతో భూమి భుక్తి వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం రైతుకూలి సాయుధ పోరాటం చేసిన మహనీయులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ సొసైటీ మాజీ డైరెక్టర్,మేడ్చల్ మండల కురుమ సంఘం అధ్యక్షులు గౌర్ల ఎర్ర భీరప్ప కురుమ,గిర్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ చీర్ల బాలప్ప కురుమ,మేడ్చల్ పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు గౌర్ల మధు కురుమ,మేడ్చల్ పట్టణ కురుమ సంఘం ఉపాధ్యక్షులు ఒగ్గు సురేష్ కురుమ, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి, మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ



ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ, మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి, మేడ్చల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జనగాం నాగరాజు గౌడ్,మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ,మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు పెంజర్ల స్వామి యాదవ్,బత్తుల శివ కుమార్ యాదవ్,రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మా రెడ్డి,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారామణ,మేడ్చల్ పట్టణ మాజీ యం పి టి సి సభ్యులు నడికొప్పు బాల మల్లేష్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్ గౌడ్,దుర్గం వెంకటేష్ ముదిరాజ్,రాజశేఖర్ రెడ్డి (బబ్లూ),దుబ్బ రామస్వామి ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.కృష్ణయ్యకు పూలే ఎక్స్ లెన్సీ అవార్డు



**హైదరాబాద్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** బీసీ దళపతి నిత్య పోరాట యోధుడు, పార్లమెంట్ సభ్యులు ఆర్.కృష్ణయ్యకు ఈ ఏడాది మాత్మ గాంధీ జ్యోతిరావు పూలే ఎక్స్ లెన్సీ అవార్డు-25కు ఎంపిక చేసినట్లు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ మహమ్మద్ అక్తర్ అలీ పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర శాఖ కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక్కరికి ఇచ్చే అవార్డును ఆర్.కృష్ణయ్యను ఎంపిక చేశామన్నారు. ఈనెల 11న విద్యానగర్ లోని బీసీ భవన్ సమావేశం హాల్లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్యను శాలువా, పూలమాల, మెమొంటో సన్మాన పత్రంతో ఘనంగా సన్మానిస్తున్నట్టు తెలిపారు.

## సీతారామ కాలనీలో కార్పొరేటర్ పర్యటన



**చిలుకానగర్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ లోని సీతారామ కాలనీలో గురువారం చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ గీత మున్సిపల్ అధికారులతో కలిసిపర్యటించారు. సీతారామ కాలనీ మాజీ అధ్యక్షులు బజార్ జగన్నాథ్ గౌడ్, కాలనీ సభ్యులు కార్పొరేటర్ ను కాలనీలోని పలు రోడ్లు మంచినీళ్ల పైపులైను వేయించిన తర్వాత రోడ్లన్నీ గుంటల మాయంగా మారాయని కాలనీలో నివసించే ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని తెలియజేశారు. స్పందించిన కార్పొరేటర్ గీత కాలనీలోని పలు వీధులను సందర్శించి బాగా దెబ్బతిన్న వీధులను వెంటనే నూతన ప్రతిపాదనలు తయారు చేసిపంపాల్సిందిగా అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో కాలనీలో నూతనంగా ప్రతిపాదన పెట్టిన అన్ని సీసీ రోడ్లకు వీలైనంత తొందరలో మంజూరు చేయించి నూతన సీసీ రోడ్లు నిర్మిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొక్కొండ జగన్ ,బంటి శ్యామ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ అధ్యక్షులు బజారు జగన్నాథ్ గౌడ్, బొట్టు రాజేష్, కాలనీ సభ్యులు సుబ్బా రావు ,ధనంజయ, రాము, అంజి రెడ్డి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి



### సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి

**మధిర, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా విఫలమైందని మధిర సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు అన్నారు.గురువారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మధిర తహశిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం పడకండి మురళి అధ్యక్షతన జరిగిన సభలో గోపాలరావు మాట్లాడుతూ, ప్రభుత్వం ఆర్భాటంగా ప్రజలకు ఆరు గ్యారంటీల పేరుతో పథకాలు వాగ్దానం చేసి అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రైతు భరోసా పథకం కింద రెండు లక్షల రుణమాఫీ చేయాలన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా రూ.12 వేలు ఇస్తామని వాగ్దానం చేసి గ్రామీణ ప్రాంతాల్లో అనేక కొర్రీలుపెట్టి ఇవ్వడం లేదని ఆరోపించారు.భూమిలేని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేస్తూ ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే అనేక సంవత్సరాలుగా కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తులు చేసుకొని ఎదురుచూస్తున్నారని కొత్త పెన్షన్లు వెంటనే ఇవ్వాలన్నారు.ఎన్నికల్లోఇచ్చినహామీప్రకారం పెన్షన్లు 4 వేలు రూపాయలకి పెంచాలని డిమాండ్ చేశారు.మహిళలకు 2,500 రూపాయలు ఇస్తానన్న హామీ అమలు చేయాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు.ఈ సందర్భంగా వివిధ డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని తాహశిల్దార్ కి అందించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల పట్టణ కార్యదర్శులు మందా సైదులు, పడకంటి మురళి, పాపినేని రామ నరసయ్య, మందడపు ఉపేంద్ర, ఊట్ల శంకర్ రావు,వడ్రానపు మధు,గౌరరాజు,ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# సోమరాయం పేటలో గోకులం షెడ్లు ప్రారంభం



**కిర్లంపూడి, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడిరైతుల సంక్షేమాభివృద్ధి కోసం చర్యలు చేపట్టింది. మినీ గోకులం షెడ్ల మంజూరుకు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. కిర్లంపూడి మండలం సోమరాయణం పేటలో గురువారం రైతు కాళ్ల సత్య లోకేష్ కు సంబంధించిన గోకులం షెడ్డు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ పరిపాలనలో గోకులం షెడ్లను పూర్తిగా విస్మరించింది అనిమినీ గోకులం షెడ్లు నిర్మాణానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఉపాధి హామీ పథకం కింద రాయితీ ఇస్తున్నామని అన్నారు. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం మరలా అధికారంలోకి రావడంతో వాటికి పూర్వవైభవం తెచ్చేందుకు అడుగులు వేస్తోంది. గ్రామాల్లో పశుపోషణ, కోళ్లు, గొర్రెలు, మేకలు పెంపకానికి మెరుగైన వసతి కల్పిస్తూ, పెంపకందార్లను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పశువుల నివాసానికి కొద్దిపాటి స్థలం ఉంటే మినీగోకులం పేరిట షెడ్లు నిర్మించేందుకు శ్రీకారం చుట్టింది. ఇటీవల పశుసంవర్ధకశాఖ అధికారులు గోకులం ఎంపిక ప్రక్రియకు చర్యలు చేపట్టడంతో పశు పోషకుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. అని నియోజకవర్గంలో వందల సంఖ్యలో రైతులు ముందుకు వస్తున్నారని ప్రభుత్వ నిధులను బట్టి రైతులకు గోకులం షెడ్లు మంజూరు అవుతాయని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, చదరం చంటిబాబు, తూము కుమార్, పెనగంటి బాబ్జి, పిలా మహేశ్వరరావు, పాటంశెట్టి మురళీకృష్ణ, గుడాల రాంబాబు, కంచుమర్తి రాఘవ, అధిక సంఖ్యలో రైతులు కుటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ట



**బాలాపూర్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, అన్నపూర్ణ కాలనీలోని ఆంజనేయ స్వామి ఆలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీరాములుని ఘనంగా స్వాగతించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, బడంగ్ పేట్ గ్రామ మాజీ సర్పంచ్ రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు నడికుడ యాదగిరి, మాజీ కార్పొరేటర్ బంగారు అనిత, బిజెపి సీనియర్ నాయకులు రేసు నరసింహారెడ్డి, బెల్దే రాజు, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు లాలా సందీప్, సామ సుధాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

# నాలాల పూడికతీత వేగవంతం చేయాలి

### కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్



**మల్కాజిగిరి, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** వర్షాకాలంలో వరద నీటి ముంపు సమస్యలు రాకుండా నాలాల పూడికతీత వేగవంతం చేయాలని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని షిర్డీ నగర్ లో నాలా డీసిల్టింగ్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ముందుగానే డ్రైనేజీ డీసిల్టింగ్ పనులు చేపట్టా మని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఏ ఈ శ్రీకాంత్, నాయకులు సత్యనారాయణ, ఉమేష్ సింగ్, బి కే శ్రీని వాస్ అరుణ్,మధు,రాహుల్,కాలనీవాసులు రంజిత్ కుమా ర్,ఆనంద్ గౌడ్, కిషోర్ కుమా ర్, సూర్యకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బోర్లు మరమ్మత్తుకు చర్యలు తీసుకోవాలి

### వాటర్ వర్క్స్ అధికారులతో కార్పొరేటర్ సమావేశం



**మల్కాజిగిరి, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని బోర్లు మరమ్మత్తుకు తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ శ్రవణ్, అధికారులను ఆదేశించారు. అంతకు ముందు శివపురిలో తన కార్యాలయంలో కార్పొరేటర్ శ్రవణ్, వాటర్ వర్క్స్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా బోర్ వెల్ రిపేర్స్, భూగర్భ మురుగు నీటి వ్యవస్థపై ఆయన సమీక్ష చేసారు. అనంతరం కార్పొరేటర్, అధికారులతో కలిసి ఓల్డ్ మల్కాజిగిరిలో పర్యటించారు. ఈ సందర్భం గా ఓల్డ్ మల్కాజ్గిరిలో పాడై పోయిన బోర్ లను పరిశీలిం చారు. త్వరితగతిన వాటిని బాగు చేయాలని కార్పొరేటర్, అధికారులకు సూచించారు. అదే విధంగా బస్తీ వాసులు కూడా, బోర్ లు పాడై పోకుం డా జాగ్రత్తగా వాడుకోవాల న్నారు. రానున్న వేసవిలో నీటి సమస్యలు పెరగనున్నా యని తెలిపారు. నీటిని జాగ్రత్తగా వాడటం ద్వారానే సమస్యను అధిగమించ వచ్చునన్నారు. ఈ కార్యక్ర మంలో ఏ.ఈ నవీన్, పరమేష్, ధనుంజయ్, బీజేపీ అధికార ప్రతినిధి సునీల్ యాదవ్, డివిజన్ కార్యదర్శి రవి, జిల్లా కోశాధికారి ప్రభుగుప్తా, శ్రీకాంత్, తదువమ్మ,సంతోష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**గోకవరం, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** గోకవరం మండలం లోని 33/11కె.వి గోకవరం సబ్ స్టేషన్, 33/11కె.వి కొత్తపల్లి సబ్ స్టేషన్, 33/11కె.వి తంటికొండ సబ్ స్టేషన్ మరమ్మతుల నిమిత్తమై నేడు శుక్రవారము ఉదయం 07:00 గం.ల నుండి మధ్యాహ్నం 12:00 గం.ల వరకు గోకవరం మండలంలోని గోకవరం, కృష్ణునిపాలెం, రామన్నపాలెం, చిన్నూరు, కొత్తూరు, రామానుజపురం, వెంకటాపురం, రంపయర్రంపాలెం, పెంటపల్లి, వీరలంకపల్లి, కొత్తపల్లి, రాజుపాలెం, గంగంపాలెం, ఠాకూరుపాలెం, కామరాజుపేట, జగన్నాధపురం, సూదికొండ, శివరాంపట్నం, భూపతిపాలెం, మల్లవరం, తంటికొండ, గాదులపాలెం, ఇటికాయలపల్లి, గోపాలపురం, గరగలంపాలెం, అచ్చియ్యపాలెం, ఇందుకూరుపేట, దేవారం, రావిలంక, పొత్తుకొండ, శరభవరం, ఉప్పయ్యపాలెం, నేలకోట గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున వినియోగదారులు సహకరించవలెనని రాజమహేంద్ర వరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాట్ల శ్రీధర్ వర్మ తెలిపారు.

# బాలికల వసతి గృహం ఆధునీకరణ




**విశాఖపట్నం, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా దివీస్ లాబరేటరీ సమకూర్చిన 79 లక్షల వ్యయంతో భీమిలి మండలం చిట్టివలస సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో ఆధునికరణ పనులు చేపట్టారు. ఆధునిక వసతులతో కూడిన తరగతి గదులు సాంకేతిక పరికరాలు ఆర్వో వాటర్ ప్లాంట్ ను జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ గురువారం ప్రారంభిచారు.

# ఆర్ అండ్ బి అధికారులతో ఎమ్మెల్యే బత్తుల సమీక్ష



**కోరుకొండ, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** రఘుదేవపురం, మల్లంపూడి ఆర్ అండ్ బి రోడ్డు పనులు ఏప్రిల్ 15 నుంచి ప్రారంభించాలని రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అధికారులను ఆదేశించారు. గురువారం ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు సమవేశంలో ఆయన మాట్లాడుతూ సీతనగరం రోడ్డు సత్వరం ప్రారంభించాలని తెలిపారు. రాజానగరం నియోజవర్గంలో 326 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రోడ్లు ఉన్నాయని అందులో 30 రోడ్లు ఎం.డి.ఆర్ కింద, 6 రోడ్లు స్టేట్ హైవేస్ కింద ఉన్నాయని ఈ రోడ్లన్నీ పట్టిష్టతకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. రాపాక రోడ్డు మెట్ట గంగాలమ్మ గుడి వరకు బాగా పాడయ్యిందని, దాదాపు 3 కిలోమీటర్లు రోడ్డు రిపేర్లు అవసరమని వెంటనే ఈ రోడ్ నిర్మాణం చేపట్టాలన్నారు.. కోటికేశవరం - నాగంపల్లి మూడు కిలోమీటర్ల రోడ్డుకు నిధులు మంజూరయ్యాయని వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. రాజానగరం - గాదరాడ రోడ్డు పది కిలోమీటర్లు రోడ్డు, నాగంపల్లి- చిన కొండేపూడి రోడ్డు ఎనిమిదిన్నర కిలోమీటర్లు వెంటనే నిర్మించాలని ఆయన తెలిపారు. సీతానగరం క్రీడా వికాస కేంద్రం పనులు త్వరితగతన పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులో తీసుకురావడానికి వెంటనే మిగిలిన ఉన్న పనులు పూర్తి చేయాలని సంబంధింత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ, ఈఈ, డి.ఈ, ఏఈ లు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# కంప్యూటర్ వాడకంతో ఇంగ్లీష్ త్వరగా వస్తుంది





### గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల, కళాశాలను సందర్శించిన సీతక్క

**తాడ్వాయి, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** మండలంలోని ప్రభుత్వ గిరిజన అశ్రమ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్యా బోధన చేస్తున్న విద్యార్థిని విద్యార్థులు తమ తమ హాస్టల్ లను ఇల్లు లాగా చూసుకుంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ప్రతి ఒక్కరూ వ్యాయామం చేస్తూ ధరుడ్యాం పెంపొందించుకోవాలని సూచించారు. గత కొద్ది నెలల క్రితం పలు కంపెనీల సహకారంతో పాఠశాలలోని విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా విద్యా బోధన చేయడానికి అవకాశాలను మెరుగుపరచడం జరిగిందని, రానున్న రోజులలో ఆశ్రమ పాఠశాలలో సైతం కంప్యూటర్ ద్వారా నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన చేయడం జరుగుతుందని అన్నారు. పట్టణ ప్రాంతాల్లోని విద్యార్థులకు త్వరగా ఇంగ్లీష్ రావడానికి కంప్యూటర్లు ఎంతగానో దోహదపడుతు న్నాయని, ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సైతం సులభతరంగా ఇంగ్లీష్ నేర్చుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సీతక్క అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో ఎంత ఎత్తు ఎదిగినా ఒదిగి ఉండాలని, పదిమందికి సహాయం చేసేలా, మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు, ఇతరులు గౌరవించే విధంగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు పెంపొందించే విధంగా సంబంధిత ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. అనంతరం 15 కంప్యూటర్లు కలిగి ఉన్న ల్యాబ్ ను ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుహాసిని, అధ్యాపకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కలెక్టరేట్ లో దొడ్డి జయంతి వేడుకలు



**కరీంనగర్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలను కరీంనగర్ కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసి అమరుడైన దొడ్డి కొమురయ్య భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. కురుమ సంఘం అధ్యక్షులు కడారి అయిలయ్య మాట్లాడుచూ దొడ్డి కొమురయ్య ప్రస్తుత జనగామ జిల్లా కడివెండి గ్రామములో నిరుపేద గొర్రెల కాపరియైన కురుమ కులములో జన్మించినాడన్నారు. ఆనాటి భూస్వాముల ఆగడాలకు బానిస బతుకులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ముందుండి ప్రాణాలను సైతం లెక్కచేయకుండ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి తెలంగాణ అమరుడై ఎందరికో స్ఫూర్తినిచ్చి లక్షలాది ఎకరాల భూపంపిణికి మార్గదర్శకులై, ఎన్నో ఉద్యమాలకు కారకులై దొరల గడీలు కూల్చి బడుగు బలహీన వర్గాలలో వెలుగునింపుటకు ధైర్యనిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, కొంకటి లక్ష్మీ నారాయణ, జిల్లా శంకర్, రేణిగుంట్ల ప్రవీణ్, రాంబాబు నాయక్, కురుమ సంఘం జిల్లా నాయకులు కర్రె రాజు, బీర్ల బీరయ్య, ఎల్కపెల్లి లచ్చయ్య, యేగుర్ల అశోక్, జూలపెల్లి రఘునందన్, మేకల నర్సయ్య, చిగుర్ల శ్రీనివాస్, కర్రె అనిల్ కుమార్, కర్రె పావని, పోలె శ్రీనివాస్, సెవ్వాల అక్షయ్, ఈరల్ల విజయ్ కుమార్, దయ్యాల బీరయ్య, కర్రె శ్రీనివాస్, గుంటి స్వరూప మీస రమాదేవి, చిగుర్ల గట్టయ్య వివిధ ప్రజా సంఘాల నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 ర్యాంకర్ ను అభినందించిన అందెల



**బాలాపూర్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గ్రీన్ హెూమ్స్ కాలనీకి చెందిన ముద్దగోని కళ్యాణ్ గౌడ్ ఇటీవల విడుదలైనటువంటి గ్రూప్-1 ఫలితాల్లో 173 వ ర్యాంకు సాధించిన నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ సన్మానించారు. కళ్యాణ్ అందెల శ్రీరాములును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగాకలిశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ నేటి యువత కళ్యాణ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని, అనుకున్న లక్ష్యాన్ని సాధించేవరకు విశ్రమించకుండా కృషి చేయాలని తద్వారా కష్టానికి తగ్గ ఫలితం దక్కుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి, రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్లు, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, రామోజీ అమిత శ్రీశైలం చారి, సహకార బ్యాంక్ డైరెక్టర్ పెత్తుల పుల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామ్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు నిమ్మల రవికాంత్ గౌడ్, తోట అరేందర్ రెడ్డి, జనగే శ్రీశైలం యాదవ్, యాతం వెంకటేష్ యాదవ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో రైతన్నల హర్షం



**మద్దూర్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** మండలం లోని పలు గ్రామాల్లో గురువారం మోస్తరు వాన పడింది. దీంతో అడుగంటిన బోర్లతో నీరందకా అసలే సగం వరి పంటలు పోయి దిగులు చెందుతున్న రైతులు ఉన్న పంటపై ఆందోళన పడుతున్నారు. ఇప్పటికే పంటలు ఎండుముఖం పట్టిన రైతులు దిగులు చెందితే కొద్దిపాటి ఎండిన రైతుల కళ్ల లో ఆనందం కనిపించింది. గురువారం సంత రోజు కావడంతోమద్దూరులో మధ్యాహ్నం నుంచి మార్కెట్ నిర్వహించేందుకు రైతులకు ఇబ్బందిగా మారింది. కొంతమంది వ్యాపారస్తులకు చెందిన వస్తువులు, కూరగాయలు రోడ్డు పాలయ్యాయి.

# నరసింహస్వామి ఆలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ట



**బెల్లంకొండ, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** పుణ్యక్షేత్రమైన మండలంలోని కేతవరం గ్రామంలో వెలిసి ఉన్న లక్ష్మీనరసింహస్వామి ముఖ ఆలయము ముందు నూతనంగా జీవ ధ్వజస్తంభ పరిహార దేవత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు గురువారం శాస్త్రోక్తంగా వేద పండితులు నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెదేపా సీనియర్ నాయకులు గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ వెన్న సాంబశివరెడ్డి ధ్వజస్తంభ ప్రతిష్టలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవదాయశాఖ ఈవో అవుదూరి వెంకటేశ్వర రెడ్డి ,ఆలయ కమిటీ చైర్మన్ పాశం నరసింహ రెడ్డి, ధ్వజస్తంభ దాత భాస్కరరావు, కౌశిక్ రఘువన్ చెన్నై, అక్కల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మహా అన్నదానం నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# మద్దూరు మెయిన్ రోడ్డు విస్తరణ పూర్తయ్యేనా..!



**మద్దూర్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** ఏడు నెలలు కావస్తున్న మద్దూర్ మున్సిపాలిటీ కేంద్రంలో చేపట్టిన 4 లేన్ రోడ్డు విస్తరణ పనులు నత్తనడకన కొన సాగుతున్నాయి. కొడంగల్ సీఎం నియోజక వర్గం నేపత్యంలో పనులు వేగవంతం చెయ్యాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించినా పనులు పూర్తి కాక ప్రయాణికులు, వ్యాపారస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవలే కాడ ఆఫీసర్ వెంకట్ రెడ్డి పనులు పూర్తి చెయ్యాలని కాంట్రాక్టర్ తో మాట్లాడినా ఫలితం లేకుండా పోయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. మొదట్లో ఒక్కసారిగా ఊపందుకున్న పనులు నెలల కొద్ది పెండింగ్ లో పడుతున్నాయి. గురువారం సంత రోజు కావడంతో పాత బస్టాండ్ వద్ద ట్రాఫిక్ తో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పనులు చేపట్టి అసంపూర్తిగానే వదిలి వెళుతున్నారని, వ్యాపార దుకాణం ఓనర్లు,ప్రయాణికులు వాపోయారు. సంబంధిత అధికారులు స్పందించి మెయిన్ రోడ్డు పనులు వెంటనే పూర్తిచేయాలని పట్టణ ప్రజలు కోరారు.

# రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోండి

### బిఎంసి కమిషనర్ ఏ.శైలజ



**బోడుప్పల్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ, వికలాంగుల నిరుద్యోగ యువకులకు ఆర్థిక సహాయ నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకముగా ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకమును ప్రారంభించడం జరిగినది. అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఆన్లైన్ ద్వారా, మీ సేవ లేదా బోడుప్పల్ నగర పాలక సంస్థ కార్యాలములో దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ ఏ.శైలజ కోరారు. ధరఖాస్తు చేసుకో వలసిన వృత్తుల వివరాలు మున్సిపల్ సిటిజన్ సర్వీస్ సెంటర్ లో అందుబాటులో ఉన్నాయి. అదే విధముగా ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకున్న దరఖాస్తుల ప్రతులను బోడుప్పల్ నగర పాలక సంస్థ కార్యాలయం యందు స్వీకరించబడును. పూర్తి సమాచారం కోసం కార్యాలయ పౌర సేవా కేంద్రములో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆసక్తి గల నిరుద్యోగ యువకులు ఇట్టి అవకాశమును సద్వినియోగ పరుచుకోవాలని కమిషనర్ తెలిపారు.

# హెచ్ సి యూ భూములపై.. ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

## సీపీఎం మండల కార్యదర్శి సబిత డిమాండ్



**ఘట్ కేసర్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్ సబిత డిమాండ్ చేశారు. గురువారం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రా లేక రియల్ ఎస్టేట్ వ్యాపారా అని ఆమె ప్రశ్నించారు. హెచ్ సి యూ పై పోలీసు నిర్బంధం ఆపాలని నినాదాలు చేశారు. దేశవ్యాప్తంగా, అత్యున్నత ప్రమాణాలను కలిగి భవిష్యత్ తరానికి అత్యున్నత స్థాయి అధికార యంత్రాంగాన్ని శాస్త్రవేత్తలను అందిస్తున్న హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూములను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని కోరారు. విశ్వ విద్యాలయాల్లో నూతన కోర్సులను ప్రవేశపెట్టి పరిశోధనలకు అధిక నిధులను వెచ్చించడం మానేసి విశ్వవిద్యాలయ భూములను ప్రైవేటు వ్యక్తులకు ఎలా అప్పగిస్తారని ఆమె ప్రశ్నించారు. తమ భూముల పరిరక్షణ కోసం పోరాడుతున్న హెచ్ సి యూ విద్యార్థుల పట్ల పోలీసులు కర్కశంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. విద్యార్థులు చేస్తున్న పోరాటాలకు అండగా హెచ్ సి యు ముందు నిరసన తెలిపిన సిపిఎం నాయకులను అక్రమంగా అరెస్టు చేసి కేసులు పెట్టారని విమర్శించారు. ప్రభుత్వ భూములు అమ్ముకోవడానికి రాష్ట్రానికి సీఎం ను చేయలేదన్నారు. విద్యార్థులు, నాయకుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకొని భూములను విశ్వ విద్యాలయానికి అందించే వరకు విద్యార్థుల పక్షాన పోరాడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకురాలు చల్ల గొండ అరుణ, గ్రామ శాఖ కార్యదర్శి సునీత, దేవి, కే.అనసూయ, భారతమ్మ, పార్వతమ్మ, లలిత, సరళ,గౌరీ, స్రవంతి, వైష్ణవి,వాణి,జానకి, జయమ్మ, సుజాత, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి సేవా గుణం ఉండాలి

## పి ఎం సి మాజీ మేయర్ అమర్ సింగ్




**మేడిపల్లి, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొల్తూరి సాయి ఆధ్వర్యంలో చలివేంద్రంను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ అమర్ సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా చలివేంద్రమును ఏర్పాటు చేసిన కొల్తూరి సాయిని అభినందించి సన్మానించడం జరిగింది. ప్రతి ఒక్కరికి సేవా గుణం ఉండాలని కోరారు. ప్రస్తుత పరిస్థితిలో ఉష్ణోగ్రత అధికంగా ఉండడంవల్ల వడ దెబ్బ తగలకుండ ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకుంటూ మంచి నీరు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి, కుర్ర శ్రీకాంత్ గౌడ్, అలువాల దేవేందర్ గౌడ్, బండారి రవీందర్, మాజీ కార్పొరేటర్లు సుభాష్ నాయక్, అనంత్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్, బిజెపి నాయకులు నెమలికొండ అనిల్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో బాలునికి తీవ్ర గాయాలు



**ధర్మపురి, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** ధర్మారం మండలం నాయకంపల్లి తండాలో వీధి కుక్కలు రోడ్డుపై వెళు న్న ప్రజలపై దాడి చేస్తున్నాయి. తండాలో గురువారం నాయకంపల్లి తండా మాజీ ఉపసర్పంచ్ నునావత్ రవి శ్యామల కుమారుడు గణేష్ ఇంటి ముందు రోడ్డుపైకి వెళ్లగా వీధి కుక్కలు బాలునిపై దాడి చేశాయి.ఈ దాడిలో బాలుడికి చేతు,కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. బాలుడు తండ్రి రవి చికిత్స నిమిత్తం నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లగా అక్కడ డాక్టర్ ప్రథమ చికిత్స అందించారు. డాక్టర్ సూచనల మేరకు కరీంనగర్ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించాడు.వీధి కుక్కలు దాడులు చేయడంతో ప్రజలు తీవ్రభాయ ఆందోళనకు గురవుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని తండావాసులు కోరుతున్నారు.


# ఆర్టీసీ కార్గో సేవలు పునరుద్ధరించాలి: బయ్యని రాజు



**మోత్కూరు, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** మోత్కూరు బస్టాండ్ లో ఆర్టీసీ కార్గో సేవలు వెంటనే పునరుద్ధరించాలి పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బయ్యనిరాజు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ మోత్కూర్ బస్టాండ్ లోని ఆర్టీసీ కార్గో సర్వీస్ సెంటర్ మూతపడడం వల్ల దూర ప్రాంతం నుండి పార్సీలు పంపించే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే టెండర్ వేసి కార్గో సేవలు పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆర్టీసీ అధికారులను, యాదగిరిగుట్ట డిఎం ను కోరారు. కార్గో సేవలు నిలిచి పోవడంతో హైదరాబాద్-నల్గొండ-సూర్యాపేట దూర ప్రాంతాల నుండి మోత్కూర్ కు ప్రతి నిత్యం పంపించే పార్సిల్ ఆగిపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే కార్గిల్ సేవలు పునరుద్ధరించే విధంగా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# మోత్కూరు లో స్పీడ్ బ్రేకర్ లను ఏర్పాటు చేయాలి

## మున్సిపల్ కమిషనర్ కు వినతి




**మోత్కూరు, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** మోత్కూరు పట్టణం లో నూతనంగా వేసిన రోడ్డు మీద ఏటువంటి స్పీడ్ బ్రేకర్ లు,సూచిక బోర్డు లు, బారికెడ్లు లేక పోవడంతో ప్రజలు ప్రతి రోజు ప్రమాదాలకు గురవుతున్నారని మున్సిపల్ కార్యాలయం లో జూనియర్ అసిస్టెంట్ మచ్చగిరి కి మోత్కూర్ బిఆర్ఎస్ పట్టణ పార్టీ ఆద్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాత బస్టాండ్,చెరువు కట్ట, ఎస్బిఐ బ్యాంక్ దగ్గర ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. ఈ ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్ లు,సూచిక బోర్డు లు తక్షణమే ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను,జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్,పురుగుల మల్లయ్య,చేతరాసి వెంకన్న,బోడ శ్రీను, మొరిగాల శ్రీను,గుంటి దేవ,బుర్ర వెంకన్న తదితరులు ఉన్నారు.

# లౌకిక విలువలను హరిస్తున్న వక్ఫ్ సవరణ

## సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్



**కడప, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** పార్లమెంటులో బిజెపి కేంద్ర ప్రభుత్వం లౌకిక విలువలను మంట కలుపుతూ, మైనార్టీల హక్కులను హరిస్తూ, వక్ఫ్ చట్ట సవరణ చేస్తూ, పార్లమెంటులో ఆమోదింప చేసుకోవటం రాజ్యాంగ వ్యతిరేక చర్యన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కమిటీ సంపూర్ణంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి మైనార్టీ ప్రభుత్వం తన హిందుత్వ మతోన్మాద ఎజెండా అమలులో భాగంగా బిజెపి కేంద్ర ప్రభుత్వం ముస్లిం ప్రజలపై విద్వేషాన్ని చిమ్ముతూ అనేక దాడులు చేస్తున్నది. లవ్ జిహాద్, ఘర్వాపసీ, కామన్ సివిల్ కోడ్, మసీదుల విధ్వంసం, మూక హత్యలతో హిందుత్వ ఉన్మాద శక్తులు తల పడుతున్నాయి. ఇప్పుడు సరికొత్తగా సవరణ చట్టం ద్వారా ముస్లింలు ధార్మిక, సామాజిక, సాంస్కృతిక సంస్థలపై దాడి తలపెట్టింది. ఈ చట్టం ఆస్తుల కబ్జా చేయడానికి తప్ప, వాక్ఫ్ఆస్తులు అభివృద్ధికి కాదు. దుర్మార్గమైన సవరణలు చేస్తూ ముస్లిం ప్రజల ఆస్తులపై యుద్ధం ప్రకటించే ఈ బిల్లును లౌకిక పార్టీలుగా చెప్పుకునే టిడిపి, జనసేనతో సహా మరికొన్ని పార్టీలు తమ స్వార్ధ ప్రయోజనాలకై బలపరచడంతో 2025 ఏప్రిల్ రెండవ తేదీ నిన్న ఈ బిల్లు ఆమోదం పొందింది. టిడిపి జనసేనల వైఖరి లౌకికత్వానికి విఘాతం కలిగించాయి. సిపిఎం సహా ప్రతిపక్షాలు ఈ బిల్లును పార్లమెంటులో గట్టిగా ఎదుర్కొన్నాయి. ఒకసారి వక్ఫ్ చేయబడిన అస్తులు శాశ్వతంగా వక్ఫ్ ఆస్తులుగా ఉంటాయని వాటి స్వభావాన్ని మార్చే అధికారం ఎవరికి లేదని సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఈ చట్టం చేయబడింది. భారత రాజ్యాంగంలోని 25,29,30 తదితర నిబంధనకు వ్యతిరేకంగా ఈ చట్టం చేయబడింది. మసీదులు, దర్గాలు, స్మశానాలు ఇప్పుడు మరింత ప్రమాదంలో పడతాయి. లక్షల ఎకరాల వక్ఫ్ ఆస్తులు కొల్ల గొట్టబడతాయి.

# ప్రవీణ్ పగడాల మృతి పై పాస్టర్స్ ఐక్యవేదిక ర్యాలీ




**మొవ్వ, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ లో పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం ముమ్మాటికి హత్యేనని పాస్టర్స్ ఐక్యవేదిక పేర్కొన్నారు. ప్రవీణ్ అనుమాన మృతి పై తక్షణమే సిబిఐ ఎంక్వైరీ వేయాలని డిమాండ్ చేశారు . ప్రవీణ్ కుటుంబానికి శాంతి చేకూర్చాలని కోరుతూ ప్రవీణ్ పగడాల హత్యపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయం చేయాలని కోరారు. ఇలాంటి ఘటనలు దేశంలో ఎక్కడా పునరుత్వం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూడాలని పేర్కొన్నారు. గురువారం పెదపూడి నుంచి కూచిపూడి కూడలి మీదుగా మొవ్వ వరకు, మొవ్వ మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులిపాక ప్రసాద్, బేతేలు ప్రార్థనా మందిరం పాస్టర్ బిషప్ అప్పికట్ల ఇమ్మానుయేలు, యేసే జవాబు సంఘ కాపరి పరిశుద్ధ రాజు, పాస్టర్లు ఫిలిప్, అప్పికట్ల ఎబినేజర్, అప్పికట్ల సంతోష్ కుమార్, మార్కు ప్రసన్నకుమార్, రెబ్బ ఇమ్మానియేల్, ముళ్ళపూడి ఇమ్మానుయేలు, కొక్కిలీగడ్డ సతీష్, కోలవంతి ప్రభుదాస్, జువనపుడి వినయ్ బాబు, పాగోలు రమేష్ బాబు, గురుపత్తి శ్రీనివాసరావు, వైయస్సార్ పార్టీ యువ నాయకులు బడే గౌతమ్, మొవ్వ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, (న్యాయవాది), పాస్టర్ కొల్లూరి సుధాకర్, సిపిఎం పార్టీ నాయకులు శీలం నారాయణరావు, పిట్టు శ్రీనివాసరావు గౌరుపర్తి వెంకటరమణమూర్తి ,చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, మొవ్వ మండల అంబేద్కర్ యూత్ సభ్యులు తదితర క్రైస్తవ సంఘాలు వివిధ గ్రామాల నుండి తరలివచ్చి ఈ శాంతి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం పాస్టర్స్ అసోసియేషన్ ఎమ్మార్వో కె మస్తాన్ కు వినతి పత్రం సమర్పించారు.

# దాహార్తి నియంత్రణకు చలివేంద్రాలు దోహదం



## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

**మల్కాజిగిరి, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు దోహద పడతాయని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. గురువారం ఆయన గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ పేట్ లో కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మైనంపల్లి హన్మంత రావు మాట్లాడుతూ వేసవి కాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణికులకు చల్లటి మంచినీరు అందిస్తే ఎంతో పుణ్యం వస్తుంద న్నారు. పది మందికి ఉపయోగపడే చలివేంద్రాలను మరిన్ని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్, బి.కే.శ్రీనివాస్, రాందాస్, శ్రీనివాసచారి, సంతోష్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్, రామ్ చందర్, నాగరాజు, ఎస్ ఆర్ ప్రసాద్, సిరిగిరి రాజు, చంద్రశేఖర్, ఫరీద్, మనోజ్, ఇస్తారి, రాజు, కొమురయ్య, ఇందిరా ప్రియదర్శిని, ఆశా, కనక లక్ష్మి, సంపత్ గౌడ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 5న.. రవిస్ బ్రిలియంట్ లో స్పేస్ ఎక్స్ పో

## ముఖ్యఅతిథిగా హాజరవనున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్. ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** భారత అంతరిక్ష పరిశోధ సంస్థ నేతృత్వంలోని జాతీయ రిమోట్ సెన్సింగ్ సెంటర్ మరియు కెఐ ల్యాబ్ సహకారంతో సర్కిల్ పరిధి కాటేదాన్ శాంతినగర్ లోని రవిస్ బ్రిలియంట్ స్కూల్ ఆవరణలో ఈనెల 5వ తేదీన 'స్పెస్ ఎక్స్ పో' నిర్వహిస్తున్నామని, ఆ పాఠశాల కరస్పాండెంట్ ఎస్.ఆర్. రజినీకాంత్ తెలిపారు.ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగే ఈ ఎక్స్ పో లో విద్యార్థులకు పరిశోధనల నమూనాల తయారీకి కావలసిన అద్భుతమైన అనుభవం లభించనుందన్నారు. విద్యార్థుల్లో సామాజిక, ఆర్థిక సమస్యల పరిష్కారాలను చూపే ఆలోచనల దిశగా ప్రదర్శన ఉంటుందన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి కె.శంకర్ రాథోడ్,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేంట్ పాఠశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఎన్.రెడ్డి తదితరులు హాజరవుతారని రజినీకాంత్ తెలిపారు.

# నర్సాపూర్ చౌరస్తాలో దొడ్డి జయంతి వేడుకలు



**తూప్రాన్, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని నర్సాపూర్ చౌరస్తాలో తొలి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతిని అఖిలభారత కురుమ యాదవ సంఘం నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఇందులో నాయకులు చిలుక మల్లేష్ యాదవ్, లంబ రమేష్, కురుమ సంఘం యూత్ అధ్యక్షులు తొంట నరసింహులు, సభ్యుడు అంజన్ యాదవ్, వెంకటేష్ యాదవ్, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య

## తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ




**సంగారెడ్డి, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** నిజాం నిరంకుశ పాలన, దొరల పెత్తందారీకి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు దొడ్డి కొమరయ్యను తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఘనంగా స్మరించుకున్నారు. గురు వారం సంగారెడ్డిలో ఆయన 315 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడిగా దొడ్డి కొమరయ్య చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా నాలుగు వేల మంది కార్యకర్తలు ప్రాణత్యాగం చేశారని, ఆ ఉద్యమానికి కొమరయ్య మార్గదర్శకుడిగా నిలిచారని గుర్తు చేశారు. దొడ్డి కొమరయ్య పోరాటం, దొరల దోపిడీ, వెట్టిచాకిరి, అన్యాయ పాలనకు వ్యతిరేకంగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం ఇతర ప్రపంచ ఉద్యమాల కంటే ప్రత్యేకమైనదని, చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య గ్రామ ప్రజలను వెట్టిచాకిరి రద్దు కోసం ఉద్యమించేందుకు ప్రేరేపించారని తెలిపారు. ఆయన స్ఫూర్తి ప్రజల్లో చిరస్మరణీయంగా నిలిచి పోతుందని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీ గణేష్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గం



**జగ్గంపేట, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** జగ్గంపేట గోకవరం రోడ్డు లోగల శ్రీలక్ష్మి గణేష్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. యూనియన్ ప్రెసిడెంట్ గా గుంపన దొరబాబు, వైస్ ప్రెసిడెంట్ ద్వారా సత్తిబాబు ఎన్నికైనారు. వారి ఆధ్వర్యంలో స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటో యూనియన్ సభ్యులందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలని నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో యూనియన్ మరింత పటిష్టంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు ట్రెజరర్ యల్ల శ్రీను, భాస్కరరావు, పడాల నూకరాజు, శ్యామ్, గోవిందపురం శివ, కందికట్ల నాగు, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ దోచుకున్న సొత్తును...
# ఉద్యమకారులకు పంచండి



- ప్రత్యేక తెలంగాణ కేసిఆర్ కుటుంబానికి ఉపాధిగా.. లిఉద్యమకారులకు ఊరి కోయ్యాలగా దాపరించింది
- రేవంత్ రెడ్డి పదేపదే చెబుతున్న కేసీఆర్ కుటుంబ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలి
- ఆ కుటుంబ ఆస్తులపై హైడ్రా తరహాలో చర్యలు చేపట్టాలి
- ఉద్యమకారుల జేఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య

**ఖమ్మం, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** రాష్ట్ర డిజిటల్ మీడియా జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు ఆర్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఖమ్మంలో అమర వీరుల స్థూపం వద్ద నివాళు ్ళ అర్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల వివరించుతూ వాటి పరిష్కారం కోసం ఏప్రిల్ 13వ తేదీన హైదరాబాద్ లో జరిగే సభను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యమకారుల జేఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య మాట్లాడుతూ అనేక దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్ష వివిధ రకాల పోరాటాలు, ఉద్యమాలు, త్యాగాలు ఎన్నో బలిదానాలతో ఏర్పడ్డ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం తెలంగాణ ద్రోహుల పాలిట వరంగా, కేసిఆర్ కుటుంబానికి ఉపాధిగా ఉద్యమ కారులకు ఊరి కోయ్యాలగా దాపరించిందని, గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఏమి జరిగిందో సామాన్య ప్రజలకు సైతం అర్థం కావటంతో తగిన గుణపాఠం చెప్పారు. కేసిఆర్ ప్రజా వ్యతిరేక ఆ ప్రజాస్వామిక పోకడలు సహించలేని ప్రజలు, కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉద్యమ కారులకు ఇచ్చిన హామిలను చూసి అమర వీరుల తల్లిదండ్రులు ఉద్యమకారులు



సంబ్బండ వర్గాల ప్రజలు గంపగుత్తగా ఓట్లు వేసి రెవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకోచ్చారు.

సియం రెవంత్ రెడ్డి తన ఏడాదిన్నర పాలనతో తెలంగాణ ఉద్యమకారులకు, అమరవీరుల తల్లింద్రడులకు చేసిన వంచె నను కేసిఆర్ పాలన తీరును తలపిస్తుంది. హామీల అమలు లేదు, ఉద్యమకారుల ఊసే లేదు, మంత్రులు సైతం మాట్లాడటం లేదు. ఎంతసేపు ఉన్న కేసిఆర్ ప్రభుత్వం, కేసిఆర్ కుటుంబం అనేక కబ్జాలు చేసారని, రాష్ట్ర ఖజానాను దోచుకునాన్నరని పదే పదే చేబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం వాటిపై హైడ్రా తరహ చర్యలు చేపట్టి ఆ భూములను స్వాధీనం చేసుకొని తెలంగాణ ఉద్యమకారులకు జర్నలిస్టు మిత్రులకు ఆర్హత ఉన్న ప్రజలకు భూ పంపిణీకి శ్రీకారం చుట్టాలని లేదా ఈ రెండు సంత్సరాల నుండి ఏ విధంగానైతే నిర్లక్ష్యంగా ఉంటున్నారో, అదే విధంగా ఇక ముందు కూడ కొనసాగితే పార్టీలు వెరైనా పాలకుల బుద్ధులు ఓకే విధంగా ఉంటాయని ప్రజలు భావించకుండా జూన్ రెండవ తేదీలోగా జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు. ఎక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు అట్లాగే ఉద్యమకారులకి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 250 గజాల ఇంటి స్థలం దాని నిర్మాణం కోసం 30 లక్షల రూపాయలు అమరవీరుల తల్లిదండ్రులకు 25 వేల రూపాయల పెంక్షన్ ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. లేని పక్షంలో కేసిఆర్ కుటుంబానికి ఏ శిక్ష ఐతే పడిందో కాంగ్రెస్ పార్టీకి కూడ అదే శిక్ష పడుతుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జెఏసి రాష్ట్ర నాయకులు వేముల యాదగిరి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు అంబాల రామరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అంగిడి భిక్షం, తీగల రాములు, తునికిపాటి చారి, ఫ్రకుద్దిన్, ఉలంగి పద్మ, తెళ్ళూరి వెంకటేశ్వర్లు, కర్రి ముత్తయ్య, మంద. వెంకటేశ్వర్లు, పాలకుర్తి కృష్ణ, బొల్లికొండ పాపయ్య, ఆశోక్ సింగ్, కుక్క, సత్యం, పెద్దపాక విజయ్, రాంమాంజనేయులు, వడియా రాజేష్ నాయక్, ఉళ్ళోజు వెంకన్న, లంజపల్లి రామస్వామి, వడ్డెబోయిన వెంకటేశ్వర్లు, కాలింగ్ గురవయ్య, జంపాని ఆంజయ్య తదితర ఉద్యమ నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.



## రోహీర్‌లో భర్తను హతమార్చిన భార్య

**ఏటూరునాగారం, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం రోహీరు గ్రామంలో భార్య చేతిలో భర్త హతమైన ఘటన చోటు చేసుకుంది. కాగా స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భర్త మండపు సమ్మయ్య (57) కొంతకాలంగా నిత్యం మద్యం సేవిస్తూ రాత్రనకా పగలనకా భార్యను వేధిస్తూ గొడవలు పడేవారని, బుధవారం రాత్రి అదేవిధంగా భార్య స్వప్నతో గొడవ చేస్తుండడంతో విసుగు చెందిన ఆమె తీవ్రంగా కొట్టడంతో సమ్మయ్య మృతి చెందాడన్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఉదయాన్నే ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఏటూరు నాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పంచనామ నిర్వహించారు. అనంతరం ఆమెపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సిమెంట్ లారీ ఢీ కొని వ్యక్తి మృతి



**పెబ్బేరు, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** ఇంటికి పెద్ద దిక్కై కార్పెంటర్ పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్న 57 సంవత్సరాల వృద్ధుడికి రోడ్డు ప్రమాదం విషాదాన్ని నింపింది. సిమెంట్ లారీ రూపంలో ఒకర్ని మృత్యువు కబళించింది. ఈ ఘటన పెబ్బేరు పట్టణంలోని కొల్లాపూర్ చౌరస్తా దగ్గరలో భవాని వైన్ షాప్ సమీపంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు వనపర్తి జిల్లా నాచహళ్లి గ్రామానికి చెందిన విష్ణు చారి (57) పెబ్బేరు పట్టణంలోని కొల్లాపూర్ చౌరస్తా దగ్గరలో భవాని వైన్ షాప్ సమీపంలో కొల్లా పూర్ వైపు నడుచుకుంటూ వెళుతుండగా అదే దారిలో వెనుక వైపు నుంచి సిమెంటు లారీ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వల్ల విస్తీ చారికి ఎడమ చేంఎడమ కాలుకు తీవ్రగాయాలు అయినవి వెంటనే గాయపడిన వ్యక్తిని 108 ద్వారా వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లిన తర్వాత మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గ మధ్యలో చనిపోవడం జరిగింది. విష్ణు చారి కూతురు శైలజ ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ కర్నూల్ కు చెందిన షైక్ దాదావలిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## చివరి ధాన్యం గింజనూ కొంటాం : మంత్రి పొంగులేటి

**కూసుమంచి, ఏప్రిల్ 3(నిఘా న్యూస్):** మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. తొలుత గంగమ్మ గుడిలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగమ్మ గుడి కమిటీ సభ్యులు మంత్రి పొంగులేటిని శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు మంత్రి రూ. 50వేల నగదు అందజేశారు. అనంతరం ఇటీవల నాయకన్ గూడెం గ్రామంలో ఇటీవల మరణించిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ముదిరెడ్డి గోపాలరెడ్డి చిత్రపటానికి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తొందరపడి దళారులకు అమ్ముకోవద్దని, ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేయడమే కాకుండా బోనస్ కూడా ఇస్తుందని తెలిపారు. గత సంవత్సరం తెలంగాణ రాష్ట్రం దేశంలోనే రెండవ స్థానంలో ధాన్యం పండించడంలో రెండో స్థానంలో నిలిచిందని, కాళేశ్వరం లేకుండానే రికార్డు స్థాయిలో ధాన్యం పండించారని రైతులకు ప్రభుత్వం అండ దండగా నిలిచిందని అన్నారు. ఎక్కడ నీటి సమస్య రాకుండా చివరి పోలం వరకు నీటిని అందించామని అన్నారు. 25లక్షల 65 వేల మందికి రెండు లక్షల రుణమాపీ అందించామని, క్వింటాలుకు 500చొప్పున 1700కోట్ల రూపాయిలు బోనస్ చెల్లించామని తెలిపారు. రైతు భరోసా కింద 5 లక్షల 40వేల కోట్ల రూపాయిలు అందించామని మిగతావి కూడా త్వరలోనే ఇస్తామని ఆయన అన్నారు. తెలంగాణ



వ్యాప్తంగా రెండు పంటలు కలిపి 3 లక్షల టన్నుల పంట పండిందని, దొడ్డు బియ్యం వేరే దేశాలకు ఎగుమతి చేయడంతో పాటు సన్నబియ్యం రేషన్ దుకాణాల ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, సీడీసీ చైర్మన్ ఎరబోలు. సూర్యనారాయణ రెడ్డి, ఎండి. హఫీజుద్దీన్, జొన్నలగడ్డ. రవి, జూకూరి. గోపాలరావు, బజ్జురి. వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి ఆర్. వెంకటరెడ్డి, అలింగ లింగారెడ్డి, భీష్మ చారి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధీర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బయ్య వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## తొలగించిన బస్టాండ్ ఏర్పాటు చేయించని కమీషనర్

- అక్రమంగా తీసిన ఆర్‌టిసి బస్టాండ్ తిరిగి ఏర్పాటు చేయరా
- స్థానిక నాయకులకు అధికారం లేకపోవడం తో అధికారులదే హవా
- అధికారులు ప్రజల అవసరాలు తీర్చకపోవడంతో ప్రభుత్వంపై వ్యతిరేకత






**నాగారం, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** నాగారం మునిసిపల్ పరిధి ఎస్ వి నగర్ విజయ హాస్పిటల్ యాజమాన్యం అక్రమంగా తొలగించిన ఆర్ టి సి బస్టాండ్ ఏర్పాటు చెయించని కమీషనర్ భాస్కర్ రెడ్డి అని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజు రోజుకు బానుదు బగ బగా మండుతుంతే ప్రజలకు ఏమి చేయక పోయిన సుమారు 25 యేండ్లుగా వున్నా బస్టాండ్ ను తోగించిన హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసికోవడానికి వచ్చిన ఆర్ టి సి అధికారులకు అడ్డు పడి బస్టాండ్ తొలగించిన యాజమాన్యంపై చర్యలు తీసుకోకుండా నిశ్శబ్దంగా ఉండడం పై పలు మయ్ మయ్ లు ముట్టయ అన్న అనుమానాలు వస్తున్నాయని ప్రయాణికులు ఆరోపించారు. ప్రజలకు సేవ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం చూపడం పట్ల తీవ్ర అసహనం వ్యక్త పరుస్తున్నారు. ఆర్ టి సి హాస్పిటల్ యాజమాన్యంకు తిరిగి ఏర్పాటు చేయాలని హెచ్చరికలు చేసిన, స్థానిక మునిసిపల్ అధికారులు ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం విడ్డురంగా ఉందని ప్రయాణం చేసే ప్రజల ఇబ్బందులను వదిలేసి మునిసిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారు. ప్రభుత్వ పెద్దలు అధికారుల పని తీరు పై ఎన్ని హెచ్చరికలు చేసిన అధికారుల పనిలో ఎలాంటి మార్పులు రాలేదని ప్రజల పన్నులచే జీతాలు తీసుకుంటూ ఆ ప్రజలకే పని చేయకపోవడం తీవ్ర ఆందోళన కలిగించే పరిస్థితి కనబడుతుందని, ప్రజలు ప్రభుత్వంపై రోజు రోజుకు వ్యతిరేకత వస్తున్న నిర్లక్ష్యం వహించిన అధికారుల చర్యలు లేకపోవడంతో ప్రజలకు రోజు రోజుకు ఇబ్బందులు పెడుతూ రాక్షస ఆనందం పొందుతున్నారని ప్రజలు అన్నారు.



## కూచిపూడిలో కబ్జాల తొలగింపుకు ఫైనల్ నోటీసులు


**కూచిపూడిలో సర్వే నెంబర్ 38/1 లోని పసుమర్తి వారి ధర్మ చెరువు పోరంబోకు, 38/2 ఆర్ అండ్ బి రోడ్డు మార్జిన్ లను ఆక్రమించుకొని వ్యాపారాలతో పాటు కాపురాలుంటున్న ఆక్రమణదారులు**

**కూచిపూడి, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** మొవ్వ మండలంలోని కూచిపూడి లో రీ సర్వే నెంబర్ 38/1 లోని పసుమర్తి వారి ధర్మ చెరువు పోరంబోకు, 38/2 ఆర్ అండ్ బి రోడ్డు మార్జిన్ లను ఆక్రమించుకొని వ్యాపారాలతో పాటు కాపురాలుంటున్న ఆక్రమణ దారులను తొలగించడం కోసం గ్రామపంచాయతీ అధికారులు ఫైనల్ ఆర్డర్ (నోటీసులు) గురువారం జారీ చేశారు. వీరికి ఈ రోజు నుంచి వారం రోజుల గడువు విధించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గత ఏడాది ఆక్రమణ దారులను తొలగించాలంటూ ఆదేశాలు జారీ చేసినా అప్పట్లో గ్రామపంచాయతీ అధికారులు నోటీసులు కే పరిమితమైనారు. దేశ విదేశాలలో పేరు ప్రఖ్యాతలు గాంచిన కూచిపూడిని పర్యావరణ కేంద్రంగా తీర్చి దిద్దడానికి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు, రాజమహేంద్రవరం పార్లమెంటు సభ్యురాలు, ఆంధ్రప్రదేశ్ బిజెపి పార్టీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి అడుగులు కదిలిస్తున్న ఈ తరుణంలో కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ దీనిపై దృష్టి సారించారు.

గత నెల 29వ తారీఖున కూచిపూడి అభివృద్ధిపై సమీక్ష నిర్వహించిన ఆయన మొవ్వ తాసిల్దార్ కార్యాలయంలో సమావేశమై చర్చించినట్టు తెలిసింది. కాగా బుధవారం ఈ సమస్యపై తహసిల్దార్ కే. మస్తాన్ కూచిపూడి పంచాయతీ కార్యదర్శి కె. పుష్పనాధంతో సమావేశం నిర్వహించి తొలగింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అవసరమైతే పోలీసు బలగాలను రంగంలోకి దింపన ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కార్యదర్శి పుష్పనాదం జూనియర్ అసిస్టెంట్ ఏ రాం ఫణీంద్రతో కలిసి బార్లపూడి రోడ్డులోని కూచిపూడి రామాలయం దగ్గర నుంచి మొవ్వ రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు గల ఆక్రమణదారులకు ఫైనల్ నోటీసు అందజేశారు. ఇదిలా ఉండగా ఈ విషయంలో విద్యుత్ శాఖ అధికారుల సహకారాన్ని కూడా గ్రామపంచాయతీ కోరినట్టు తెలుస్తోంది.

## జేకే 5ఓపెన్ కాస్ట్ నిర్వాసితులకు.. గతంలో ఇచ్చిన ప్యాకేజీనే ఇస్తాం

**మంత్రి పొంగులేటికి భూ నిర్వాసితుల వినతి పత్రం**



**ఇల్లందు, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్):** ఇల్లందు జేకే 5 ఎక్స్టెన్షన్ ఓపెన్ కాస్ట్ పూసపల్లి, విజయలక్ష్మీ నగర్, తిలక్ నగర్ 21 ప్రాంతంలో నిర్వాసితులుగా మారుతున్న ప్రజలకు జెకె 5 ఓసిలో ఇచ్చిన విధంగా. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని కోరుతూ ప్రజలు అఖిలపక్షం సహకారంతో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ఇచ్చిన ప్యాకేజీ యధావిధిగా కొనసాగించేట్లు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, విజయలక్ష్మి నగర్ మాజీ సర్పంచ్ పూనెం కవిత, అఖిల పక్ష నేతలు అబ్దుల్ నబి, వెన్నంపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎట్టి హరికృష్ణ, క్లింట్ రోచ్, సదరం మహేష్, అడ్వకేట్ సూర్ణపాక సత్యనారాయణ, దనసరి రాజు, పూనెం మధు వడ్డేపల్లి సురేష్, సదరం రాజు, సూరజ్ మౌర్య, వట్టం రాజు, బండి సతీష్, ఉబ్బని ఈశ్వర్, హరిసింగ్, కనకయ్య, పోకల రాధ, కళ్యాణి, ఎట్టి శ్రీలత, పూనెం రాంబాయి మనోజ్ సాహు, మాదాసు రమేశ్, జమున తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామనవమి శోభా యాత్రకు...
# 20 వేల మంది పోలీసులతో బందోబస్తు

**హైదరాబాద్ సిపి సివి ఆనంద్ అధ్యక్షతన సమన్వయ సమావేశం**




**హైదరాబాద్, ఏప్రిల్ 3(నిఘా న్యూస్):** శ్రీ రామనవమి శోభా యాత్రను పురస్కరించుకొని సీతారామ్ బాగ్ లోని ద్రౌపది గార్డెన్ లో గురువారం అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శ్రీరామ నవమి శోభా యాత్ర 2010 లో ప్రారంభమై అనతి కాలంలోనే దేశ వ్యాప్తంగా ఖ్యాతి పొందినదని పేర్కొన్నారు. శ్రీరామనవమి శోభా యాత్ర సీతారాం బాగ్ వద్ద ప్రారంభమై హనుమాన్ వ్యాయామ శాల వరకు కొనసాగుతుందన్నారు. శ్రీరామ నవమి శోభా యాత్ర శాంతియుతంగా జరుపుకోవాలని సిపి సూచించారు.

హైదరాబాద్ సిటీ పోలీసు తరపున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రారంభం నుండి ముగింపు వరకు భారీ బందోబస్తును ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. శోభా యాత్ర శాంతియు తంగా జరిగేందుకు ప్రజలు, ఉత్సవ సమితి నిర్వాహకులు పోలీసుల కు సహకరించాలని కోరారు. శోభా యాత్ర మధ్యాహ్నం ఒంటి గంటలోపు ప్రారంభించే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. గతంలో జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, శోభా యాత్ర కొనసాగే దారులు చాలా చిన్నగా ఉండటం వలన, పెద్ద టస్కర్ వాహనాలు వెళ్ళడానికి చాలా ఇబ్బందిగా ఉంటుందని, కావున ముందస్తుగా వాహనాలతో ఒక ట్రయల్ రన్ ఏర్పాటు చేసుకోవాలని ఉత్సవ సమితి సభ్యులకు సిపి సూచించారు. పోలీసు శాఖ తరపున డ్రోన్ల సహాయముతో బందోబస్తును పర్యవేక్షిస్తుంటామని, కావున ఎవరైనా డ్రోన్లు వాడాలన్నా ముందస్తుగా స్థానిక పోలీసుల అనుమతి తీసుకోవాలని సూచించారు. డిజె సౌండ్ వాడడం వలన ప్రజలకు గుండె సంబంధిత జబ్బులు, వినికిడి సమస్యలు వస్తున్నట్లు తెలిసిందని, కావున అందరి క్షేమం కోరి డిజె కు బదులుగా సౌండ్ సిస్టమ్ ను వాడడం వలన అందరికి మేలు జరుగుతుందని తెలిపారు. శోభా యాత్రలో ఇతర వర్గాలను కించ పరిచే విధంగా పాటలు, స్పీచ్‌లు లేకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

శోభా యాత్రకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా ముగియడానికి అన్ని ప్రభుత్వ విభాగాలు చర్యలు తీసుకోవాలని కోరారు. శోభా యాత్ర మార్గంలో అన్ని ప్రధాన కూడళ్ళ వద్ద, సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లతో పాటుగా, నిరంతరం సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తామని తెలిపారు. శోభా యాత్రలో నిర్వాహకులు, ప్రజలు నిబంధనలు పాటించి ,భక్తి శ్రద్ధలతో పండుగలు జరుపుకోవాలని కోరారు. శోభా యాత్ర నిర్వాహకులు విగ్రహాల ప్రతిమల ఎత్తులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. శ్రీ రామ నవమి శోభా యాత్రకు హైదరాబాదు సిటీ పోలీసు అన్ని విభాగాలు, స్పెషల్ పోలీసులు కలుపుకుని 20 వేల మందితో బందోబస్తు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. నేరస్తులపై షీ టీం, సిసిఎస్ పోలీసులతో వారి కదలికలపై పూర్తి స్థాయిలో నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్, ట్రాఫిక్ జాయింట్ సిపి జోయల్ డేవీస్ డీసీపీలు చంద్ర మోహన్ బాలస్వామి, చైతన్య కుమార్, స్నేహ మెహ్రా, అడిషనల్ కమిషనర్ జిహెచ్ ఎంసి రఘు ప్రసాద్, డివై. ఆర్. ఎం ఆర్టిసి శ్రీనివాసరావు, భాగ్యనగర్ ఉత్సవ కమిటీ సెక్రటరీ భగవంతరావు, ఆర్గనైజర్ కృష్ణ ప్రధాన కార్యదర్శి గోవింద్ రాట్కే ఆనంద్ సింగ్, వెంకన్న, అమరెందర్ రెడ్డి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com